‘సీతారామ’ వేగం పెంచండి

- ‘ఆర్అండ్‌బీ’, నీటిపారుదలశాఖ మంత్రులు తుమ్మల, హరీష్‌రావు
- పంప్‌హౌస్, కాల్వలు, పర్యావరణ అనుమతులపై అధికారులతో హైదరాబాద్‌లో సమీక్ష
- పనులు జరుగుతున్న తీరుపై అసంతృప్తి

7



సీతారామ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న తుమ్మల, హరీష్‌రావు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
16
బుధవారం 30 ఆగస్టు 2017




ప్రక్షాళన దారిలో..

- 1నుంచి రైతు సమన్వయ సమితుల ఏర్పాటు..
- కార్యాచరణ సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ
- జిల్లాలో 102 రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక
- రెండు జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రిగా తుమ్మల

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా క్షేత్రస్థాయిలో భూసర్వే పనులు చేపట్టేందుకు ఉద్దేశించిన రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు వ్యవసాయశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఒకటో తేదీ నుంచి నిర్వహించనున్న గ్రామ సభల్లో ఈ కమిటీలను నియమించనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమితుల్లో మహిళా రైతులతో పాటు సామాజిక వర్గాల సమతౌల్యం కూడా పాటించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఇవి నామినేటెడ్ కమిటీలు కాబట్టి అధికారపార్టీ మార్క్ కనిపించే అవకాశముంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

– ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

11





సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

క్రీడారంగ అభివృద్ధికి రూ.2 కోట్లు

- ఎమ్మెల్యే పువ్వాడ
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

16

ఆన్‌లైన్ తప్పింది

- పాఠశాల విద్యార్థుల ఆధార్ అనుసంధానంపై అనుమానాలు
- ఆన్‌లైన్ ప్రక్రియకు మిగిలింది రెండు రోజులే
- నెలాఖరులోగా పూర్తిచేయాలని ఆదేశాలు
- మధ్యాహ్న భోజన పథకానికీ ఆధార్ లింకు
- ప్రభుత్వ పాఠశాలల్లో 90శాతం పూర్తి
- ప్రైవేటు పాఠశాలల్లో 80శాతమే..

11



జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల లెక్కలు గందరగోళంగా ఉంటున్నాయి. పాఠశాల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. వారికి చేరాల్సిన ప్రభుత్వ ఫలాలు పక్కదారి పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటికి చెక్‌పెట్టాలన్న యోచనతో ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిర్ణయించింది. నెలాఖరులోగా ఆ పని పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేసింది. ఇంకా రెండు రోజులే గడువుంది. కానీ జిల్లాలో ఇంకా 23వేల మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేయాల్సి ఉంది.

– ఆంధ్రజ్యోతి, ఖమ్మం

పాఠశాలలు	మొత్తం	విద్యార్థులు	ప్రైవేటు	విద్యార్థులు
ప్రాథమిక	873	1,17,935	34	2,450
ప్రాథమికోన్నత	294	30,822	83	7,597
ఉన్నత	432	51,637	174	21,542



విద్యుత్తుశాఖలో మోగిన

ఎన్నికల సైరన్

- 1989 తరువాత తొలిసారి ఎన్నికలు
- 8న నిర్వహణ... 16న కౌంటింగ్
- ప్రచారానికి సమాయత్తమవుతున్న యూనియన్లు

11



ఏకీకృత సర్వీసురూల్స్ అంటే...



బోనకల్: జిల్లా ఎంపిక కమిటీల ద్వారా ఎంపికయిన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యా యులకు పదోన్నతుల విషయంలో ఒకే సర్వీసు రూల్స్‌ను అమలుచేసే విధానమే ఏకీకృత సర్వీసు రూల్స్. ఈ నిబంధనలపై ప్ర భుత్వ పంచాయతీరాజ్ టీచర్ల మధ్య వివాదం 1998నుంచి ప్రారంభ మయింది. విద్యాశాఖ యాజమాన్యం కింద ఉన్న పాఠశాలల్లో పనిచేసే వారిని ప్రభుత్వ టీచర్లగానూ, మండల, జిల్లాపరిషత్తుల పరిధిలో గల పాఠశాలల్లో పనిచేసే వారిని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులుగా గుర్తించారు. 1994 వరకు ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్ల నియామకాలు వేర్వేరుగా జరిగేవి. 1995నుంచి అన్ని పాఠశాలలకు ఒకే విధం గా డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయ నియామకాలను జరుపుతున్నారు. 371డీ అధికరణం ప్రకారం తమకే పదోన్నతులు ముందుగా ఇవ్వాలని పంచాయతీరాజ్ టీచర్లకు అర్హత లేదని ప్రభుత్వ టీచర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఏకీకృత సర్వీసురూల్స్ అంశానికి ప్రాధాన్యం సంతరించుకుంది.

వినాయక పూజ, ఉపాసన విశిష్టత



ఖమ్మం సాంస్కృతికం: గణపతి పూజ, ఉపాసన విధానాలు చాలా ఉ న్నాయి. గణపతి దీక్షను పొంది గణప తియే పరబ్రహ్మం అని... మొట్టమొదటి గాణాపత్యుల ఆధ్వర్యం లో దీక్షను అందుకోవాలి. దీక్షా సంస్కారా నంతరం గణపతి మంత్రోపదేశం పొంది, శ్ర ద్ధగా అనుస్ఠానం చేయాలి. గురు శిష్యులిద్దరూ శుదా త్ములై ఉండి, పరాన్న భోజనం చేయరాదు. త్రికరణశు ద్ధిగా బ్రహ్మచర్యాన్ని పాటించాలి. అభ్యక్ష భోజనం నిషి ద్ధం. గురుద్రోహి చింతన మనసులోకానీ, కలలో కానీ రారాదు. గణాపత్యంలో ఆరు ముఖ్య భేదాలున్నాయి. మహాగణపతి, హరిద్రా గణపతి, ఉచ్ఛిష్ట గణ పతి, స్వర్ణ గణపతి, నవనీత గణపతి, సతాన గణపతుల్ని పూజిస్తారు. ఒక్కో గణపతికీ ప్రత్యేక పూజా విధానాలు న్నాయి. తంత్రసారంలో ఈ పూజా విధానాలన్నీ వివరించారు. గణప తిని లింగరూపంలోను, సాలిగ్రామ, యంత్ర, కలశ, విగ్రహ రూపంలోను పూజించే సంప్రదాయం ఉంది. గణపతి సాలగ్రామాలు చాలా అరుదు. తంజావూరు జిల్లాలోని తిరునల్లూరులో గణపతి సాలగ్రామానికి నిత్య పూజలు జరుగుతున్నాయి. దక్షిణ కన్నడ జిల్లా లోని ఉప్పూరులో గణేశ లింగం మరొకటి ఉంది. నిత్య దేవతార్చనలోను, ప ంచాయత తనంలో పూజించే గణ పతి ప్రీతీకకు శోణభద్ర గణపతి అని పేరు.

విద్యార్థుల విజయం

సాధిస్తే గర్వపడతా

- హసావత్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములకలపల్లి



- ములకలపల్లి

ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మరోశాఖలో తనకు వ చ్చిన ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి జూనియర్ కళాశాల ప్రి న్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు. తన ఆశయంమేరకు ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోనే ఈ కళాశాల ప్రథమ స్థానంలో నిలువడం గమనార్హం. భావిభా రత పౌరులను అత్యంత ఉత్తములుగా తీర్చిదిద్దడంలోనే అనందం ఉందని ఆయన తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆత్మీయ పలకరింపు విశేషాలు ..

కుటుంబ నేపథ్యం

వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు హసావత్ జాన్లా, చావలి. ఆయన సతీమణి సంగీత కొత్తగూడెం ప్రభుత్వ జూని యర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కూతురు మనీష ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, కొడుకు రోహిత్ పదో తరగతి చదువుతున్నారు.

చదువు సాగిందిలా ...

ఐదో తరగతి వరకూ స్వగ్రామమైన కిష్టాపురం ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలలో, సమీపంలోని తుంబూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆరు, ఏడు తరగుతులను చదివారు. తుంబూరు పాఠశాలలోని గురువు తోటచర్ల వాసుదేవరావు సూచనతో నేరుగా పదో తరగతి రాశారు. కి ష్టాపురం నుంచి ప్రతీరోజూ12 కి.మీ. సైకిల్‌పై ప్రయాణి స్తూ సమీప పట్టణమైన సత్తుపల్లిలోని జలగం వెంగళ రావు ప్రభుత్వ కళాశాల (జీవీఆర్)లో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా కాలే జీలో పీజీ పట్టా పొందారు.

ఉద్యోగమిలా..

స్నేహితులు సత్యనారాయణ, హన్మంతరావు సహకా రంతో 1998లో గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించారు. 1999లో ఫిజిక్స్ లెక్చరర్‌గా ఆదిలాబాద్ జిల్లాలో, తర్వాత ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లిలో ఎనిమిది సంవత్సరాలు విధులు నిర్వ హించారు. 2010లో పదోన్నతిపై ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో డీఈసీ సభ్యు డిగా మూడేళ్లుగా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.

వారంలో ఒక్క రోజు.. సైకిల్ సవారీ



బిజీ లైఫ్‌లో ఆరోగ్యమే ప్రధానమంటున్న వైద్యులు, అధికారులు

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బైస్కిల్ రైడర్‌లు

-ఖమ్మం కలెక్టరేట్

'టైమ్ సరిపోలేదు...
కచ్చితంగా నీపనిచేసే వాణ్ని..!
మీ ఇంటికి వద్దామనుకున్నా.. ఈ లోగా వేరే పనితో అటు వెళ్లాల్సి వచ్చింది..!
రోజులో 24 గంటలు కూడా సరిపోవడంలేదు...
ఇంకో రెండు గంటలు ఉంటే బాగుంటుంది..!'

ఇలాంటి మాటలు మీరు ఎప్పుడో ఒకప్పుడు మీ సన్నిహితులతోనో... స్నేహితులతోనూ అనే ఉంటారు.. పని ఒత్తిడి కారణమైతే.. ఉన్న సమయాన్ని ప్రణాళి కాయుతంగా వినియోగించుకోవడం మరో కారణం.. మీకున్న సమయాన్ని తగినట్లుగా ప్రణాళిక వేసుకుం టే ఇబ్బందుల నుంచి, ఒత్తిడి నుంచీ తప్పించు కోవచ్చు.. ! అదిగో సరిగ్గా ఇదే మంత్రాన్ని అవలం బిస్తున్నారీ అలుపెరగని అధికారులు.. వైద్యులు....!

వారంతా నిత్యం ఊపిరి సలపని పనిఒత్తిడితో పనిచేస్తారు. ఉదయం విధులకు వస్తే సాయంత్రం ఐదు గంటలకు కూడా భోజనం చేయలేని.. ప్రముఖ వైద్యులు కొందరైతే... మరి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు. వారంతా కలిసి ఆలోచించారు.. ఆలోచనకు కార్యరూపంలో పెట్టారు... !

అదే సైక్లింగ్...! వారాంతంలో ఒక రోజు ఖమ్మంలో ని పటేల్ స్టేడియం ఎదురుగా సమావేశం అవుతారు. సెలవు రోజుకు ముందే రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని సమాచారాన్ని పంచుకుంటారు. సెలవు రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకే అక్కడికి సైకిళ్లతో సహా చేరుకుంటారు. అక్కడి నుంచీ కనీసం 28 నుంచి 30కిలోమీటర్ల దూరం ప్రయాణి స్తారు. సైకిల్ స్వారీ చేసి తమ ఒత్తిడికి చెక్‌పెడుతున్నారు.

ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహేంద్రకుమార్, కిషన్, గోంగూర వెంకటేశ్వర్లు, రాఘవ, బండి విష్ణు, తో పాటు కార్పొరేటర్ పోట్ల వీరేందర్, ప్రగతి ఫ్రైడ్ అధినేత చావారాము, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దారు రంజిత్‌కుమార్ వీరంతా 15మంది బృందం. వీరంతా ప్రతీ ఆదివారం సైకిల్ సవారీ చేస్తుంటారు.

ఒక్కో సైకిల్‌ను రూ.15వేల నుంచి 26 వేల వరకు ఖరీదు చేసే సైకిళ్లను కొనుగోలు చేశారు. ప్రతీ వారంలో సెలవు రోజు ఖమ్మంనుంచి 30 కిలోమీటర్లు సైక్లింగ్ చేస్తున్నారు. ఆరోగ్యంతో పాటు నిత్యం ఒత్తిడితో పనిచేసే వీరు ఆసక్తితో సైకిల్ స్వారీ చేస్తున్నారు. ప్రతీవారం బృందంగాఖమ్మంనుంచి చుట్టుపక్కన ప్రాంతాలకు వాహ్యాళిగా వెళ్తున్నారు. సైక్లింగ్ వలన కనీసం 400 కెలోరీల శక్తి ఖర్చువతున్నట్లు చెబుతు న్నారు. ఆసక్తిగా చేపట్టిన వీరి సైక్లింగ్ స్వారీ ఇటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వడంతో పాటు వారికి ఆరోగ్యాన్ని పంచుతుందని వారు 'ఆంధ్రజ్యోతి' తో తమ అనుభవాన్ని పంచుకున్నారు.! సో మీలో కొందరైనా కనీసం వారంలో ఒక్క రోజు సైక్లింగ్ చేపట్టాలని వారు సూచిస్తున్నారు....!



స్కిప్పింగ్.. స్కిప్పింగ్

తాడాటతో ఇంట్లోనే ఆరోగ్యం

ఖమ్మం స్పోర్ట్స్: తాడాటతో చాలా చౌకగా ఆరోగ్యాన్ని పొందొచ్చు. స్కిప్పింగ్‌తో శరీరం మొత్తానికి వ్యాయామం దొరుకుతుంది. అయితే స్కిప్పింగ్ చేసే పద్ధతుల్లో వెరైటీ ఫాలో అయితే ఫలితం రెండింతలుంటుంది. ఈ వెరైటీలు ఏవంటే... 1. మొదట అందరూ చేసే విధంగా రెండు కాళ్లు ఒకేసారి పైకి లేపి ఎగిరే స్కిప్పింగ్. ఈ విధానంలో ఆపకుండా 50 నుంచి 100 చేయాలి. 2. తర్వాత చేతుల్ని క్రిస్‌క్రాస్‌గా ఉంచి, అంతే మొత్తంలో స్కిప్పింగ్ చేయాలి. 3.ఒక కాలు మడిచి రెండో కాలితో స్కిప్పింగ్ చేయాలి. 4. వెనక నుంచి ముందుకు స్కిప్పింగ్ చేయాలి. ఇది కొద్దిగా కష్టమే. కాబట్టి నెమ్మదిగా రివర్స్ స్కిప్పింగ్ చేయాలి. ఇటీవల జాతీయస్థాయిలో కూడా తాడాట పోటీలు నిర్వహిస్తున్నారు. కాబట్టి క్రీడాకారులకు కూడా ఈ స్కిప్పింగ్ పతకాల సాధనకు ఉపయోగపడుతుంది.

మినీ లోకం



ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

నేడు కార్పొరేషన్ పాలకవర్గ సమావేశం

17 అంశాలపై చర్చ..
మేయర్ డాక్టర్ పాపాలాల్

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగరపాలక సంస్థ పాలకవర్గసమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు కార్పొరేషన్‌లోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు మేయర్ డాక్టర్ జి.పాపాలాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

17 అంశాలపై చర్చ..

ఖమ్మం కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో మొత్తం 17అంశాలపై చర్చ జరపనున్నారు. ఇందులో ముఖ్యంగా ప్లాట్లు, అక్రమలే అవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) ద్వారా వచ్చిన ఆదాయాన్ని అభివృద్ధి పనులకు వినియోగించడం, ట్రేడ్‌లైసెన్స్‌ల పెంపుపై తీర్మానాలు చేయనున్నారు. పారిశుధ్య నిర్వహణ గడువుపెంపు, కార్పొరేషన్ కార్యాలయంలో పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వంనుంచి వచ్చే రూ.100కోట్ల నిధులతో చేపట్టేపనులు, గతంలో స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించిన పనులపై తీర్మానం చేయనున్నారు.



'ఎల్ఆర్ఎస్' నిధుల వినియోగానికి ప్రతిపాదనలు..

'ఎల్ఆర్ఎస్' (భూ క్రమబద్ధీకరణ పథకం) ద్వారా ఖమ్మం కార్పొరేషన్‌కు వచ్చిన రూ.67కోట్లలో రూ.63 కోట్లను అభివృద్ధి పనులకు వినియోగించేందుకు ప్రతిపాదనలు తయారుచేశారు. బుధవారం నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలపై తీర్మానం చేయనున్నారు. ఈ నిధుల్లో రూ.60కోట్లను సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి వినియోగిస్తారు. మిగిలిన రూ.3కోట్లను నగరంలోని శ్మశానవాటికల అభివృద్ధికి కేటాయించనున్నారు. 'ఎల్ఆర్ఎస్' నిధులను డివిజన్‌లో పనులఆధారంగా రూ.50లక్షల నుంచి రూ.2కోట్ల వరకు కేటాయించనున్నారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లా అధికారుల స్వాగతం



నాగిరెడ్డికి పుష్పగుచ్ఛాన్నిస్తున్న ఆర్డీవో పూర్ణచంద్రరావు, జడ్పీ సీఈవో నాగేశ్, డీపీవో శ్రీనివాసరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి మంగళవారం ఖమ్మం చేరుకున్నారు. ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ అతిథిగృహంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి(సీఈవో) మారుపాక నాగేశ్, ఆర్డీవో పూర్ణచంద్రరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం ఆయన్ను కలిశారు. పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయంత్రానికి కమిషనర్ కొత్తగూడెం వెళ్లిపోయారు. బుధవారం ఉదయం కొత్తగూడెంనుంచి ఖమ్మంరానున్నారు. వచ్చే ఏడాది నిర్వహించే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఉదయం 10.30గంటలకు నగరంలోని టీటీడీసీలో రెండు జిల్లాల కలెక్టర్లతో సమీక్షలో నాగిరెడ్డి పాల్గొననున్నారు.

ఆరునుంచి జిల్లాస్థాయి 'కళా ఉత్సవ్' : డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్: సెప్టెంబరు 6,7 తేదీల్లో జిల్లాస్థాయిలో కళాఉత్సవ్ కార్యక్రమ్మాన్ని నిర్వహిస్తున్నట్టు డీఈవో విజయలక్ష్మీబాయి మంగళవారం ప్రకటనలో తెలిపారు. టేకులపల్లిలోని 'డైట్' కళాశాలలో కళాఉత్సవ్ జరుగుతుందన్నారు. 'ఏక్ భారత్-శ్రేష్ఠభారత్' థీమ్‌తో నాలుగుఅంశాల్లో నిర్వహించనుందన్నారు. డ్యాన్స్, థియేటర్ ఆర్ట్, మ్యూజిక్, విజువల్‌ఆర్ట్స్ ఉంటాయన్నారు. సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించాలన్నారు. 9నుంచి12వతరగతి విద్యార్థులు అర్హులన్నారు. మ్యూజిక్, డ్యాన్స్‌కు ఎనిమిది మంది విద్యార్థుల చొప్పున, థియేటర్ ఆర్ట్‌కు 10మంది, విజువల్ ఆర్ట్‌కు నలుగురు విద్యార్థులేపాల్గొనాలన్నారు. అన్నిపాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఎంపికైన వారు 12-16వ తేదీవరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కళాఉత్సవ్‌లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. 'డైట్' ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని డీఈవో సూచించారు.

'మిషన్‌భగీరథ' పైపులైన్‌నుంచి నీటివృథా

వైరా: మండలంలోని మిషన్‌భగీరథ ప్రధాన పైపులైన్ సాధారణ తాగునీటి సరఫరా టెస్టింగ్ సమయంలో అధునాతనవిధానంలో నిర్మించిన ఎయిర్‌వాల్వ్‌నుంచి కూడా నీరు లీకవుతోంది. వైరా రిజర్వాయర్ ఆధారంగా వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని 12మండలాలకు ఈ పథకంద్వారా తాగునీటి సరఫరాకు నిర్మాణాలు జరుగుతున్నాయి. 2002లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన నాలుగుమండలాలకు సంబంధించి 'బోడేపూడి సుజలస్రవంతి' పథకాన్ని మిషన్ భగీరథతో అనుసంధానం చేస్తున్నారు. ఈ నాలుగుమండలాల పరిధినుంచి తప్పించి, వైరా మండలంలోని 29గ్రామాలు, బోనకల్ మండలం సీతానగరం గ్రామాన్ని పరిమితం చేశారు. అందుకోసం బోడేపూడి సుజలస్రవంతి జీఆర్‌పీ ఇతర పైపులైన్ల ప్రత్యామ్నాయంగా మండలంలో 'మిషన్ భగీరథ' కింద డక్టైల్ ఐరన్(డీఐ), ఇతర పైపులైన్లు నిర్మించారు. బోడేపూడి హెడ్‌వర్క్స్ వద్ద డీఐ పైపులైన్‌కు కనెక్షన్‌ఇచ్చి ట్రయల్‌రన్ నిర్వహించేందుకు హడావుడి చేశారు. ఇప్పటికీ ఈ పైపులైన్‌కు కనెక్షన్ ఇవ్వలేదు. ఇదేతరుణంలో నీటిసరఫరా పైపులైన్ అవకాశాల ఆధారంగా డీఐ పైపులైన్లలో నీటి సరఫరా సాధారణ పరీక్ష చేపట్టారు. ఈపైపులైన్‌లో సోమవరం నల్లచెరువువాగుపక్కన నిర్మించిన ఎయిర్‌వాల్వ్ లీకునుఅరికట్టాల్సి ఉంది. భవిష్యత్‌లో 'బోడేపూడి' పైపులైన్‌ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా చేయాల్సి ఉంది.



ఎయిర్‌వాల్వ్‌నుంచి లీకవుతున్న తాగునీరు

'సీపీఎస్'ని నిరసిస్తూ.. నేడు ప్రదర్శన

ఖమ్మం కలెక్టరేట్: కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం (సీపీఎస్)విధానం రద్దుచేయాలని టీఎన్జీవో జిల్లాఅధ్యక్షుడు పి.రామయ్య డిమాండ్ చేశారు. పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న ప్రదర్శన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దుపై 30న ఖమ్మంలో భారీ ప్రదర్శనను నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లోని టీఎన్జీవో కార్యాలయంనుంచి ప్రదర్శన బయల్దేరుతుందన్నారు. ఈ ప్రదర్శనలో ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వేల్పుల విజేత, టీజీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, ప్రసాద్, జడ్పీయూనియన్ కార్యదర్శి రవీంద్రప్రసాద్, వల్లోజి శ్రీనివాసరావు, ఆర్వీఎస్ సాగర్, నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం నాయకులు గట్టికొండ నాగేశ్వరరావు, శ్రీకాంత్, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, దస్రు, బాలకృష్ణ, విజయ్, వెంకటనర్సమ్మ పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎన్జీవో, ఉద్యోగసంఘ నాయకులు

బస్సు సర్వీసులు పెంచాలి: ఎంఎస్‌ఎఫ్

సత్తుపల్లిరూరల్: దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థుల కోసం అదనపు ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇంచార్జ్ అశోక్ డిమాండ్‌చేశారు. మంగళవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెనుబల్లి మండలం టేకులపల్లిలోని ఆదర్శ పాఠశాలకు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో వస్తున్నారని, వీటితో పాటు సత్తుపల్లి పాఠశాలలకు, కళాశాలలకు వచ్చే విద్యార్థులకోసం ఆయా గ్రామాలనుంచి అదనపు ఆర్టీసీ బస్ సర్వీసులను నడపాలని కోరారు.

రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- రుణమాఫీ ద్వారా రైతులకు ఉపశమనం
- యాంత్రీకరణతో వ్యవసాయ రంగంతో మార్పు
- సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు

సత్తుపల్లి: రాష్ట్రంలోని రైతులను అభివృద్ధి చేసేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, రైతులను సకాలంలో ఆదుకుని రుణాలు, సబ్సిడీలు అందించిన ఘనత ఈప్రభుత్వానికే దక్కిందని సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని మాధురి పంక్షన్‌హాల్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్, టీఆర్‌ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పిడమర్తి రవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. వ్యవసాయరంగానికి పెద్ద పీట వేసి రైతులను రాజులుగా తీర్చిదిద్దుతున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మాఫీ ద్వారా రైతులను రుణ విముక్లను చేశామన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ పార్టీకే దక్కిందన్నారు. బిందు సేద్యం ద్వారా సాగు చేసేందుకుగాను రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలో గోడౌన్‌లను నిర్మించడంతో పాటు, పాలీహౌస్‌లు, వ్యవసాయ యంత్ర పరికరాలకు పెద్ద మొత్తంలో సబ్సిడీలను అందించి ఆధునిక యాంత్రీకరణ వ్యవసాయ రంగంతో మార్పు వచ్చిందన్నారు. రైతుల కష్టాలను, పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు గాను పెట్టుబడుల కోసం ఎకరానికి రూ.8 వేలు చొప్పున రైతులకు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్‌నాయకులు గాదె సత్యనారాయణ, చలగుల్ల నరసింహారావు, నగర పంచాయితీ ఛైర్ పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు, వైస్‌ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచిలు, రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రైతు సదస్సులో మాట్లాడుతున్న మువ్వా విజయ్‌బాబు
సదస్సుకు హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

తల్లాడ: తల్లాడ-దేవరపల్లి రాష్ట్రీయ ప్రధాన రహదారి నుంచి నారాయణపురం ఎస్సీకాలనీకి వెళ్లే రహదారిలో సీసీ రోడ్డు నిర్మాణానికి తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట అరుణ, ఉపసర్పంచ్ వేమిశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మోతే మునగాల, వీడీసీ ఛైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

లారీ ఢీకొని డ్రైవర్ మృతి

సత్తుపల్లి రూరల్: లారీ ఢీకొని డ్రైవర్ మృతిచెందిన సంఘటన మంగళవారం సత్తుపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. పట్టణంలోని జేవీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న లారీ అడ్డాలో లారీని వరుస క్రమంలో పెడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పక్కనున్న మరో లారీ డ్రైవర్ ఎస్‌కె. కరీముల్లా(28)ను లారీ ఢీకొట్టింది. ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడు.

కరాటేలో బంగారు పతకాలు సాధించిన పెనుబల్లి విద్యార్థులు



కరాటేలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు, ఊరేగింపు నిర్వహిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

పెనుబల్లి: మలేషియాలోని కౌలాలంపూర్ నగరంలో జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియా తరపున పెనుబల్లి పట్టణానికి చెందిన కరాటే స్కూల్ విద్యార్థులు నలుగురు పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వారు స్వగ్రామానికి చేరిన సందర్భంగా మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. 25, 26, 27 తేదీల్లో జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్ షిప్‌పోటీల్లో వీఎం బంజర్ టైగర్ కరాటే స్కూల్‌కు చెందిన పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి బోడపుట్ల శివ, వికాస్ జూనియర్ కళాశాలలో చదువుతున్న పెనుబల్లికి చెందిన కేదాసి పవన్‌కృష్ణ, వీఎం.బంజర్ శ్రీవేద పాఠశాలకు చెందిన బానోతు నరసింహ నాయక్ కల్లూరు తెలంగాణ గ్రామర్ స్కూల్‌కు చెందిన పల్లపు చిత్రా ప్రజ్ఞ అనే విద్యార్థులు బంగారు పతకాలు, వెండి పతకాలు గెలుచుకుని మలేషియాలో అంతర్జాతీయ స్థాయిలో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంలో శిక్షణనిచ్చిన మాస్టర్ ఇ.శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు. జూనియర్ కళాశాల, వేద పాఠశాలల్లో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ అల్లు అనిత, శ్రీవేద పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ చౌదరి, విద్యార్థుల తల్లిదండ్రులు బానోతు సీతారాం, కేదాసి భిక్షాలు, సప్తపది క్లబ్ సభ్యులు వెలివాల మోహన్‌రావు, పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నీలాద్రీశ్వర ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ స్థపతి

పెనుబల్లి: నీలాద్రీశ్వర ఆలయాన్ని మంగళవారం దేవాలయాల అభివృద్ధి, సలహా సూచనల అధికారి వల్లినాయకం సందర్శించారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు చింతనిప్పు సత్యనారాయణ, దేవాలయ ఈవో పాకాల వెంకటరమణ, అర్చకులు ఆదిత్యశర్మ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించనున్న రాజగోపురం, కల్యాణ మండపం, ప్రాకారం తదితర నిర్మాణాలకు స్థలాన్ని పరిశీలించారు. పలు సూచనలు చేశారు. నివేదికను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఎండోమెంట్ ఉన్నతాధికారుకు అందజేస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవో పాకాల వెంకటరమణ, ఛైర్మన్ చింతనిప్పు సత్యానారాయణ, దేవాదాయశాఖ డీఈ మల్లికార్జున్‌రెడ్డి, ఏఈ తిరుపతిరావు, కమిటీ సభ్యులు మాణికల ప్రసాద్, చిన్నం వెంకటేశ్వరరావు, గాయం వెంకటేశ్వరరావు, టీఆర్‌ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, చీకటి రామారావు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న వల్లినాయకం

ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలు

కల్లూరు: కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. చంద్రుపట్ల, రఘునాథగూడెం, లింగాల, చెన్నూరు, పెదకోరుకొండి, వెన్నవెల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా లబ్దిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఇప్పటివరకు 13 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని ఎంపీడీవో శివకుమారి తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ గోపాలరావు, సర్పంచ్‌లు జక్కంపూడి రమాదేవి, జానపాటి కృపమ్మ, సాలెపు లక్ష్మీకాంతమ్మ, మాదిరాజు జగన్నాథరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నవరాత్రులు

- గణపతులకు ప్రత్యేక పూజలు
- పలు మండపాల్లో అన్నదానాలు







సత్తుపల్లిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దయానంద్, పలు మండపాల్లో గణనాథులు, అన్నదానం చేస్తున్న రఘు, వినాయకుడికి పూజలు చేస్తున్న పిడమర్తి

సత్తుపల్లిరూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. పట్టణంలోని రామాలయం ఆవరణలో వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్, పట్టణ ఆర్యవైశ్యసంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం లంబోదరుడు బెలూన్ల అలంకరణలో దర్శనమిచ్చాడు. మసీదురోడ్డులోని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రైతు వినాయక క్షేత్రంలోని వినాయకుడ్ని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్, టీఆర్‌ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పిడమర్తి రవి, సత్తుపల్లి మండలపార్టీ అధ్యక్షుడు చల్లగుల్ల నరసింహారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణశివారులోని సరస్వతీ ఆలయం ఎదుట ఏర్పాటుచేసిన గణనాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్డులో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని దిశ కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతీగోపాలరావు ప్రారంభించారు.

మండలపరిధిలోని గంగారం, సిద్దారం, సదాశివునిపాలెం, తుంబూరు, రామానగరం, కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, చెరుకుపల్లి, రేజర్ల, కిష్టాపురం, కిష్టారం, పాకలగూడెం, బుగ్గపాడు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మూడోరోజు ఉత్సవాలు ముగిసిన తర్వాత పలు గ్రామాల్లోని వినాయకులను నిమజ్జనం చేశారు.

కల్లూరులో: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మాతాండా, రామానగర్, బత్తులపల్లి గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ వలసాల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జర్కుల లీలావతి, సర్పంచి భరోతు సుజాత, జిల్లా ఆర్యవైశ్య రాజకీయ విభాగం ఛైర్మన్ పసుమర్తి చంద్రరావు, టీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	జయ జానకీ నాయక
• శ్రీబాలాజీ	అర్జున్‌రెడ్డి
• సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	వివేకం

మాటూరుపేట, మడుపల్లి గ్రామాల్లో జ్వరాలు

మధిర రూరల్: మధిర మండలం మాటూరుపేట, మడుపల్లి గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. పలువురు జ్వరాల బారినపడి చికిత్స పొందుతున్నారు. మడుపల్లిలో 70మందికిపైగా, మాటూరుపేటలో 25మందికిపైగా జ్వరాలతో బాధపడుతున్నారు. మాటూరుపేట పీహెచ్‌సీలో 15మంది జ్వరంతో చికిత్స పొందుతున్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు జ్వరాల బారినపడిన వారిలో ఉన్నారు. మడుపల్లిలో వారంరోజులనుంచి జ్వరాలు ఉన్నాయి. మాటూరుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఒకసారి క్యాంపు నిర్వహించారు. పెద్ద జనాభా ఉన్న గ్రామం అయినందున మరోసారి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున వైద్యశిబిరం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. మాటూరుపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి బాలాజీ జ్వరపీడితులకు చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో దోమల బెడద విపరీతంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. మురుగుగుంతల వద్ద బ్లీచింగ్ చల్లించి, దోమల మందు స్ప్రే చేయించారు.



మాటూరుపేట పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న బాధితులు

కలుపుమందు పిచికారీతో వాడిపోయిన పత్తిపైరు

తల్లాడ: ఓరైతు తన వరిపొలం గట్లపై కలుపునివారణ మందు పిచికారీ చేయటంతో ఆ ప్రభావంతో పక్కనే ఉన్న మరో రైతుకు చెందిన పత్తిపైరు వాడిపోయింది. ఈ సంఘటన తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఈమేరకు పత్తిపైరు నష్టపోయిన బాధిత రైతు మంగళవారం తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అన్నారుగూడెం గ్రామానికి చెందిన యలమంచి వెంకటేశ్వరరావు తన వరిపొలం గట్లపై 24డీఅనే కలుపు నివారణ మందును పిచికారీ చేశాడు. ఈమందు ప్రభావం వల్ల పక్కనే ఉన్న దిరిశాల శ్రీనివాసరావు అనే రైతు సాగుచేసిన పత్తిపైరు వాడిపోయింది. ప్రమాదకరమైన కలుపునివారణ మందును స్ప్రే చేయటం వలన తనపత్తిపైరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతు శ్రీనివాసరావు తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వాడిపోయిన పత్తిపైరును తల్లాడ ఎస్‌ఐ మేడా ప్రసాద్ పరిశీలించారు.

రోడ్డుపై నాట్లువేసి నిరసన



నాటువేసి నిరసన తెలుపుతున్న దృశ్యం

ఏన్కూరు: మండలపరిధిలోని బీవీఎన్‌తండాలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షాలతో రోడ్లన్నీ బురదమయంగా మారి నడిచేందుకు వీల్లేకపోవడంతో కొంతమంది తండావాసులు మంగళవారం ఆరోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపారు. తండా నుంచి చేలకు వెళ్లే రోడ్డు కూడా బురదమయంగా మారటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను బాగుచేయాలని తండావాసులు కోరుతున్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

కల్లూరు: కల్లూరు మండలంలోని చంద్రుపట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు చంద్రుపట్ల సర్పంచి జక్కంపూడి రమాదేవి రూ.7000 విలువ గల క్రీడా దుస్తులను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడారంగంలో రాణించే విధంగా తనవంతు సహాయంగా ఈ క్రీడాదుస్తులను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు అందజేసినందుకు పలువురు సర్పంచిని అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి, పీడీ నర్సయ్య, పి.వీరరాఘవయ్య, టీఆర్‌ఎస్ నాయకులు జక్కంపూడి కిషోర్, రికార్డ్ అసిస్టెంట్ ఎండీ మక్బుల్, విద్యార్థులు పాల్గొన్నారు.




దుస్తులు అందజేస్తున్న సర్పంచ్

విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం

తల్లాడ: ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగేటప్పుడు పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులకు మంగళవారం తిరిగి ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ తెలిపారు.

వినాయక మండపాల వద్ద అన్నదానాలు



అన్నారుగూడెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న తల్లాడ ఎస్‌ఐ, కూరగాయలతో అలంకరణ, కుంకుమ పూజలు, కల్యాణం

తల్లాడ: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తల్లాడ మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. మండలపరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని తల్లాడ ఎస్‌ఐ మేడా ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, టీఆర్‌ఎస్ నాయకుడు తుమ్మలపల్లి రమేష్, టీడీపీ నాయకుడు వెల్లంకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నారాయణపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట అరుణ, వీడీసీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎస్‌ఐ మేడా ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, ఉపసర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు పాల్గొన్నారు. తల్లాడలోని దగ్గుల పుల్లారెడ్డి ఇంటి ఆవరణంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని కూరగాయలతో అలంకరించారు. తల్లాడలో సిద్ధి, బుద్ధి, వరసిద్ధి వినాయకుని వివాహ మహోత్సవం సోమవారంరాత్రి వైభవంగా నిర్వహించారు. వివాహమహోత్సవాన్ని ప్రధాన అర్చకుడు కంచర్ల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో ఆచార్యుల బృందం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్‌బీఐ తల్లాడ మేనేజర్ ఏఎస్‌హెచ్.ఉషాకిరణ్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద పూజలు

మధిర టౌన్: మధిర పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సిద్ధారెడ్డిబజారులో ఏర్పాటుచేసిన వినాయక మండపంవద్దసామూహిక కుంకుమార్చనలు జరిగాయి. అలాగే కృష్ణాపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రూరల్ ఎస్‌ఐ బండారి కిషోర్, సర్పంచ్ కె.రామారావు ప్రారంభించారు.

బోనకల్‌లో: మండలంలోని ముష్టికుంట్ల, రావినూతల, చిరునోముల గ్రామాలలో మంగళవారం గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముష్టికుంట్ల పాఠశాల వద్ద లడ్డూవేలం నిర్వహించగా రూ.13,116కు రావుల వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు.

21నుంచి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

మధిర: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వచ్చేనెల 21నుంచి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించటం జరుగుతుందని ఆలయకమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు, కోశాధికారి దొడ్డా శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శేషాచార్యులు తెలిపారు. 21నుంచి 30వతేదీ వరకు పదిరోజులపాటు జరిగే ఉత్సవాల్లో అమ్మవారికి రోజుకో అవతారం అలంకరణ జరుగుతుందన్నారు.

సృజన చైతన్య స్కూల్లో జాతీయ క్రీడోత్సవాలు

స్థానిక సృజన చైతన్య స్కూల్లో జాతీయ క్రీడోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ గుర్రం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలపై ఆసక్తిని కల్గి ఉండాలని తెలిపారు.

నేడు మధిరలో టీఆర్‌ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం

మధిరలోని రెడ్డిగార్డెన్స్‌లో టీఆర్‌ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం బుధవారం ఉదయం 11గంటలకు ఏర్పాటుచేసినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థచైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు.

నేడు మధిర మండలంలో ఎమ్మెల్యే భట్టి పర్యటన

మధిర టౌన్: మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క బుధవారం మధిరలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పదిగంటలకు మధిర పెద్దచెరువును పరిశీలించి మధిర, ఎర్రుపాలెం మండలాల్లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జరిగే చెరువుపనులపై సమీక్షించనున్నారు.

దేశినేనిపాలెంలో ఉచిత వైద్యశిబిరం

మధిర టౌన్: మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో కేవీఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ కోట రాంబాబు, డాక్టర్ అరుణకుమారి రోగులను పరీక్షించి ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామంలో జ్వరాలు తీవ్రంగా ఉండటంతో శిబిరం ఏర్పాటుచేశామని డాక్టర్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందలపు మోహన్‌రావు, ఎంపీటీసీ పూర్ణచంద్రరావు, ఆవుల కిరణ్, ఆవుల గురుబ్రహ్మం, సోమ కృష్ణయ్య

ప్రతిభావంతులకు ప్రోత్సాహక నగదు అందజేత

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) ఉన్నతపాఠశాలలో మంగళవారం మల్లెల సావిత్రమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు ప్రోత్సాహక నగదును ట్రస్టు చైర్మన్ లక్ష్మీనర్సయ్య అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కళ్యాణం వెంకటేశ్వరావు, ఎంపీటీసీ కిలారు వెంకటేశ్వరావు, ఎస్ఎంసీ చైర్మన్ టి.లక్ష్మణ్,హెచ్ఎం చలపతిరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

బోనకల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని జిల్లా వృత్తి విద్యాధికారి ఆంధ్రూస్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈనెలాఖరున ఆయన ఉద్యోగ విరమణ చేయనుండటంతో అధ్యాపకులు ఆంధ్రూస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిబాబు, అధ్యాపకులు తిరుపతిరావు, నాగేందర్,మోహన్,రాణి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

బడిబయట పిల్లలు టీకాలు వేయించుకోవాలి: డాక్టర్ రాజు

ఎర్రుపాలెం: చదువును మధ్యలో ఆపివేసిన బడి బయట 15సంవత్సరాలలోపు బాల బాలికలు తప్పనిసరిగా రుబెల్లా టీకాలను వేయించుకోవాలని వైద్యాధికారి డా.రాజు పేర్కొన్నారు. మంగళవారం బనిగండ్లపాడు ప్రాథమికపాఠశాల విద్యార్థులకు సిబ్బందితో కలిసి టీకాలు వేశారు. కార్యక్రమంలో డా.వినయ్‌ఆనంద్, డా.శ్రీనివాస్, సీహెచ్‌వో ప్రసన్న, సదాశివరావు, వెంకయ్య, జయలక్ష్మి, సుధాకర్‌సాయిరెడ్డి, రత్నకుమారి, రత్నమాల పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి కన్నుమూత

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు సాదినేని వీరభద్రం(85) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్, రాఘవరావు, సుధీర్, వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మండలస్థాయి పాఠశాలల క్రీడలు ప్రారంభం

తల్లాడ: మండల కేంద్రమైన తల్లాడలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి పాఠశాల బాలికల క్రీడలు ప్రారంభమయ్యాయి. క్రీడలను తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి ప్రారంభించారు. క్రీడల్లో మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట అరుణ, ప్రధానోపాధ్యాయుడు సలాది రామారావు, పీఈటీలు చావా రాంబాబు, కవిత, నర్సింహారావు, పాపారావు, స్టీఫెన్ పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

సత్తుపల్లి రూరల్: తెలుగు భాషా దినోత్సవాన్ని సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకుడు, కవి, గాయకుడు, విద్యావిశ్లేషకుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ బెల్లి యాదయ్య ముఖ్య అతిథిగా ప్రసంగించారు. గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎ.వి.రమేష్, సుమలత, రెడ్డయ్య, సుమతి, సరళాధూన్సీ రాణి, అనూష, సుబ్రమణ్యం, శాంతాకుమారి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కారేపల్లిలో: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం అధ్యక్షతన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలుగుభాషను ప్రేమించాలన్నారు.

తొర్రూరులో రోడ్డు ప్రమాదం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి ● మృతుడిది తల్లాడమండలం



వెంకటేశ్వర్లు మృతదేహం

తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి బైక్ వేగంగా ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశ్వర్లు (56) సోమవారం తొర్రూరులోని బంధువుల ఇంటికి వచ్చాడు. పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు దాటుతుండగా వరంగల్ వైపు వేగంగా వచ్చిన బైక్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య చిట్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ప్రమాణాలతో విద్యనందించాలి

● కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మంకలెక్టరేట్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉత్తమ ప్రమాణాలతో విద్యనందించాలని కలెక్టర్ డీఎస్ లోకేష్ కుమార్ అధ్యాపకులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్‌లో ప్రభుత్వ డిగ్రీకళాశాలల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత వార్షిక విద్యాసంవత్సరంలో ఫలితాలు, ప్రస్తుతం జరిగిన ప్రవేశాలు తదితర అంశాలపై చర్చించారు. బీజీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ యు వీరభద్రయ్య సమన్వయంతో నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ కళాశాలల విద్యాత్మక, మౌళిక సదుపాయాల ఆవశ్యకతపై ప్రిన్సిపల్‌తో మాట్లాడారు. ఎస్సార్‌బీజీఎన్నార్ కళాశాలలో రాష్ట్రీయ ఉత్సత (రూసా) శిక్షణ అబియాన్ నిధుల ద్వారా చేపడుతున్న భవననిర్మాణం, ఇతర అభివృద్ధిపనులను సెప్టెంబర్ నాటికి పూర్తిచేయాలన్నారు. మంజూరైన నిధులకు సంబంధించి ఖర్చుల వివరాలను అంశాల వారీగా సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్స్‌కు అందించాలని డీఈని ఆదేశించారు. నేలకొండపల్లి కళాశాలలో ఆంగ్లబోధనకు అతిథి అధ్యాపకులను నియమించడానికి మూడు నెలలకు నిధుల మంజూరు.సత్తుపల్లి డిగ్రీ కళాశాల బాలికల వసతిగృహ సముదాయం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న అదనపు భవనాల్లో విద్యార్థినుల వసతి గృహాన్ని ప్రారంభించాలని బీసీ సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కళాశాలల్లోనూ డిజిటల్ లైబ్రరీలను ప్రారంభించాలని ఆదేశించారు. వివిధ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సబార్డినేట్ పోస్టింగులకు రోస్టర్ పాయింట్స్ పొందుపరిచి వివరాలు సమర్పించాలన్నారు. ఆ ఖాళీలను కారుణ్య నియామకాల ద్వారా భర్తీచేయనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. సమావేశంలో సత్తుపల్లి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహారావు, ఖమ్మం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మాధురి, నేలకొండపల్లి, మధిర, కాలేజీల ప్రిన్సిపాళ్లు జి పద్మావతి, లలితాబాయి, బీసీ వెల్ఫేర్ అధికారి హృషీకేష్‌రెడ్డి, జిల్లా యూత్ కోఆర్డినేటర్, ఎం పరంధామరెడ్డి, వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, గిరిజన సంక్షేమశాఖ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి చిన్నారి మృతి!



లావణ్య మృతదేహం

ఇల్లెందురూరల్ : వైద్యం వికటించి చిన్నారి మృతిచెందింది. ఈ సంఘటన సోమవార రాత్రి గుండాల మండలం శంభుని గూడేనికి చెందిన కడపటి శ్రీను, సమ్మక్కల కుమార్తె అయిన లావణ్య(7) అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యసేవలు కోసం ఇల్లెందు మండలం కొమరారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యం మూలంగానే, వైద్యం వికటించి తమ పాప మృతి చెందినట్లు లావణ్య బంధువులు ఆరోపిస్తున్నారు. మంగళవారం కొమరారం గ్రామంలోని ప్రైవేటు వైద్యశాల ముందు లావణ్య బంధువులు ఆందోళనలు నిర్వహించారు. అనంతరం కొమరారం పోలీసులకు ఆర్ఎంపీ వైద్యుడిపై ఫిర్యాదు చేశారు.

యువకుడి విషాదాంతం

- పొట్టకూటికోసం వెళ్లి కన్నుమూత
- మహారాష్ట్రలో ఆచూకీ లభ్యం
- నిర్ధారించిన పోలీసులు
- 20రోజులక్రితం కూలిపనులకు తీసుకెళ్లిన స్థానికులు



రోదిస్తున్న కుటుంబసభ్యులు, ఇన్‌సెట్‌లో సతీష్ (ఫైల్)

ములకలపల్లి: ఇటీవల అదృశ్యమైన సంగెం సతీష్ (27) మృతి చెందాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలోని చర్చి ఏరియాలో ఆయన నివసిస్తున్నాడు. ఇదే పంచాయతీలోని రాజుపేటకు చెందిన బండారి రవి, తిరుపతయ్య కూలీ పని నిమిత్తం ఈ నెల 7న మహారాష్ట్రలోని సోలాపూర్‌కు పంపారు. అప్పటి నుంచి ఆచూకీ లేకుండా పోయాడు. దీంతో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో తమ కొడుకు ఆచూకీ తెలపాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పత్రికల్లో వెలువడిన కథనాల మేరకు స్థానిక పోలీసులు స్పందించారు. మహారాష్ట్రలోని సోలాపూర్ నుంచి తప్పిపోయిన సతీష్ ఈనెల 22న సింగిడి జిల్లా, గుర్తాండ్ గ్రామంలోని బస్టాండ్‌లో మృతిచెందినట్లు ఎస్ఐ రవీందర్ వెల్లడించారు. కేసు విచారణలో భాగంగా మహారాష్ట్ర పోలీసులను సంప్రదించగా గుర్తాండ్‌లోని పోలీసు స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కేసు నమోదైనట్లుగా గుర్తించామన్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో సతీష్ మృతదేహంగా పరిగణించి మృతదేహాన్ని ఇక్కడకు రప్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

'రవి, తిరుపతయ్యపై చర్యలు తీసుకోవాలి'

ఉపాధి చూపిస్తామని తన కొడుకును తీసుకెళ్లిన బండారి రవి, తిరుపతయ్యలు తన కొడుకును పొట్టన పెట్టుకున్నారని మృతుడి తల్లి జానకమ్మ బోరున విలపిస్తోంది. సతీష్‌కు చదువులేదని, లోకజ్ఞానం కూడా తెలియదని ఇప్పటి వరకు ఊరు విడిచి ఎక్కడికి వెళ్లలేదన్నారు. అలాంటి తన కొడుకును దేశం కానీ దేశం పనికి తీసుకెళ్లి అతడి మృతికి కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తన కొడుకు మృతదేహాన్ని వెంటనే ఇంటికి చేర్చాలని ఆమె వేడుకుంటుంది.

ప్రాణం తీసిన ఘర్షణ

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం: చిన్నపాటి ఘర్షణ ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. చుంచుపల్లి ఎస్ఐ వరుణ్‌ప్రసాద్ వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండల పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన బానోతు రవితేజ (25) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో రవితేజ భార్య పుట్టింటికి వెళ్లి మూడు సంవత్సరాలైంది. శనివారం రాత్రి మద్యంతాగిన రవితేజ స్థానికులైన బండారి కృష్ణ, అతడి భార్య ఇందు, అక్క రాధతో ఘర్షణకు దిగాడు. వారు ముగ్గురు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఇంట్లో నుంచి కూరగాయల కత్తి తీసుకువచ్చిన రవితేజ వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వారు అదే కత్తితో ఎదురు దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. రవితేజను బంధువులు హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఘర్షణగా నమోదైన కేసును బాధితుడు మృతి చెందటంతో హత్య కేసుగా మారుస్తూ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి బలవన్మరణం

- ఇటీవల వివాహ నిశ్చయం
- ప్రభుత్వ ఉద్యోగం రాలేదని మనోవేదన
- కోక్యాతండాలో విషాదం



ఉపేందర్ (ఫైల్)

కూసుమంచి: జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలోని కోక్యాతండలో మంగళవారం జరిగింది. తండాకు చెందిన హాలావత్ ఉపేందర్ (27) బీఈడీ చదువుకున్నాడు. కొంతకాలంగా ఉద్యోగ అన్వేషణ చేస్తున్నాడు. ఈక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా కాంట్రాక్ట్ ఉద్యోగం సంపాదించాడు. ఇటీవల 20రోజుల క్రితం కుటుంబసభ్యులు ఇదేమండలానికి చెందిన ఓయువతితో వివాహ నిశ్చయం చేశారు. జీవితంలో ఇంకా స్థిరపడలేదని మదన పడుతున్నాడు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆసమయంలో మృతుడి సోదరుడు ఇంట్లోనే నిద్రిస్తున్నాడు. నిద్ర లేచిన అనంతరం ఉపేందర్ దూలానికి వేలాడుతుండటంతో వెంటనే కిందకు దింపి పరిశీలించగా అప్పటికే మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కూసుమంచి ఎస్ఐ రఘు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టరేట్‌లో కూలిన చెట్టు

యువకుడికి తీవ్ర గాయాలు, మరో వ్యక్తికి స్వల్ప గాయం





క్షతగాత్రుడి వద్ద వివరాలు సేకరిస్తున్న అధికారులు, కూలిన చెట్టు

ఖమ్మం కలెక్టరేట్ : ఖమ్మం కలెక్టరేట్‌లో చెట్టు కూలటంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. కలక్టరేట్ ఆవరణంలోని క్యాంటీన్ పక్కనే ద్విచక్రవాహనాల పార్కింగ్ షెడ్ ఉంది. పక్కనే జామాయిల్ చెట్టు ఉదయం 11:15సమయంలో విరిగిపోయింది. క్యాంటిన్ షెడ్‌పై కుప్పకూలింది. దీంతో ట్రెజరీ బ్యాంకుకు వచ్చిన సురేందర్‌రెడ్డి అనే 22ఏళ్ల యువకుడి తలపై చెట్టు కొమ్మలు పడటంతో తీవ్రగాయాలయ్యాయి. తీవ్రరక్తస్రావం అవుతూ కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలోకి పోయిన ఆ యువకుణ్ణి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తలకు 12కుట్లు వేశారు. అయితే అతను షాక్‌కు గురవ్వడంతో సాయంత్రానికి తేరుకున్నట్లు సమాచారం. ఆ యువకుడితో పాటు దొంగరి రాములు అనే మరో విశ్రాంత ఉద్యోగి కలెక్టరేట్‌కు వచ్చి క్యాంటిన్‌లో టీ తాగి నిల్చున్నాడు. ఆతని త లపై కొమ్మలు పడ్డాయి. ఒక్కసారిగా తలపై బలంగా పడడంతో మెడలకు తీవ్ర దెబ్బతగిలాయి. సమాచారం తెలియగానే కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కేర్‌టేకర్ మీనన్ ఆప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును సందర్శకులను అడిగితెలుసుకున్నారు.

ఇద్దరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

ఎస్ఎస్ఏ సైట్ ఇంజనీర్లపై ఉన్నతాధికారుల చర్యలు

ఖమ్మంఎడ్యుకేషన్: సర్వశిక్షాభియాన్ (ఎస్ఎస్ఏ)లో ఔట్‌సోర్సింగ్‌లో సైట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఇద్ద రిని ఉద్యోగాల నుంచి తొలగించాలని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం అర్బన్, రూరల్ మండలాల సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎవీఎస్ నేతాజీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పనిచేస్తున్న వడ్డే శ్రీనివాస్‌ను తొలగించాలని డీఈవోకు ఉత్తర్వులు అందాయి. సర్వశిక్షాభియాన్‌లో వివిధ సివిల్ పనుల్లో అవకతవకలకు పాల్పడినట్టు విచారణలో వెల్లడి కావడంతో ఈచర్య తీసుకున్నారు. వీరు పనిచేసిన ప్రాంతాల్లో సివిల్‌వర్క్ రికార్డుల్ని విజిలెన్స్‌కు అందజేయకపోవడంతోపాటు పనులు జరగక పోయినా, జరిగినట్టు బిల్లుల్లో తప్పుడుగా చూపినట్టు బహిర్గతమైంది. విజిలెన్స్ అధికారుల సిఫారస్సు మేరకు వీరిని సర్వీసు నుంచి తొలగించాలని విద్యాశాఖ డైరెక్టర్, కమిషనర్ ఈనెల 21న ఆదేశాలు జారీచేశారు. గతఏప్రిల్ నుంచి నేతాజీ సెలవులో ఉన్నారు.

13క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు: మండల కేంద్రమైన ఏన్కూరు సమీపంలో మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న 13క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైరాకు చెందిన వీరన్న ఏన్కూరు పరిసర గ్రామాల్లో రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేశాడు. ఓ వాహనంలో వీటిని తరలిస్తున్నాడు. పోలీసుల పెట్రోలింగ్ సమయంలో తనిఖీ చేయగా వీటిని స్వాధీనం చేసుకున్నారు. సివిల్‌సప్లయి డీటీ మురళీకృష్ణ, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు లింగమూర్తి, జయకృష్ణ సమక్షంలో బియ్యాన్ని ఏన్కూరు డీలర్‌కు అప్పగించారు. కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	45
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	19
సౌమిత్రి సదనం	30	23

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4గం. నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 9.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,800	4,700	5,050
మిర్చి	2,500	3,500	4,900
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,700	4,100	4,355
పెసలు	3,000	4,000	4,700
మొక్కజొన్న	1250	1250	1250
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	29
కొత్తగూడెం	24	28

'సీతారామ' వేగం పెంచండి

హైదరాబాద్‌లో మంత్రులు తుమ్మల, హరీష్‌రావు సమీక్ష

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి సౌలభ్యం కల్పించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, హరీష్‌రావులు హైదరాబాద్‌లో మంగళవారం ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పనులు చేపట్టాలని, భూసేకరణ పనులు వేగ వంతం చేయాలని ఆదేశించారు. అటవీ పర్యావరణ అనుమతులు పంప్‌హౌస్ పనులు, కెనాల్, ఇతర పనులపై సమీక్షించారు. అయిదు లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు పురోగతి అనుకున్నత వేగంగా లేకపోవడంపై మంత్రులు అసంతృప్తి వ్యక్తంచేశారు. 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని అధికారులకు సూచించారు. ఎనిమిది ప్యాకేజీల్లో ప్రస్తుతం మూడు ప్యాకే జీల పనులే ప్రారంభం కావడం, మిగతా అయిదు ప్యాకేజీల పనులు అగ్రిమెంట్ చేసుకోకపోవడంపై మంత్రి తుమ్మల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిదు పంప్‌హౌస్‌ల్లో ఒక పంపుహౌస్ పని మాత్రమే ప్రారంభం కావడంతో మిగిలిన పనులనూ వేగంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. డీజీపీఎస్ సర్వే భూసేకరణ ప్రక్రియ 10 రోజుల్లో వేగవంతం చేయాలని, నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రాజెక్టుకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు సత్వరం సాధించాలని, అటవీ, రెవెన్యూశాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అలాగే 13వ కి.మీ నుంచి 30 కి.మీ వరకు కెనాల్స్ తవ్వేందుకు వన్య ప్రాణి పరిరక్షణ బోర్డు నుంచి అను మతి తీసుకోవాలని, ప్రత్యామ్నాయ భూములు కూడా వెంటనే చూపించా లని మంత్రులు సూచించారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనృంతు, జేసీ రాంకిషన్, ఇరిగేషన్ ఎస్ఈ మురళీధర్, ఈఎంసీ నాగేందర్, సీఈ సుధాకర్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి, కొత్తగూడెం అధికాధికారులతో తన చాంబర్‌లో అనుమతులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో వారం రోజుల్లో అన్ని అనుమతుల కోసం ప్రతిపాదనలు ఇరిగేషన్ శాఖకు సమర్పించాలని తెలిపారు.



తన చాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న తుమ్మల

నేటి నుంచి ఇరు జిల్లాల్లో మంత్రి తుమ్మల పర్యటన

ఖమ్మం కలెక్టరేట్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారంనుంచి నాలుగు రోజుల పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాల్లో పర్యటించనున్నారు. నేడు మధ్యాహ్నం ఒంటిగం టకు హైదరాబాద్‌లో బయల్దేరి సాయంత్రం నాలుగంటలకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డు సమీపం లోని రామ్‌లీలా ఫంక్షన్‌హాల్లో నిర్వహించే సమావేశంలో పా ల్గొంటారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటా రు. సెప్టెంబర్ 1న ఖమ్మం చేరుకుని ఉదయం 10:30కి టీటీడీసీ సమావేశ మందిరంలో బద్రాద్రి కొత్తగూడెం ,ఖమ్మం జిల్లాల్లో చేపడుతున్న మిషన్‌భగీరథ పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షి స్తారు. మధ్యాహ్నం 2:30కు తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు తిరుమలాయపాలెంలో మండలం కుక్కల తండాలో రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చే స్తారు. మధ్యాహ్నం 3:30కి మాధురిపురంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారుఅనం తరం నియోజకవర్గం రైతు సమన్వయ సమితి సమావేశంలో పాల్గొంటారు. సెప్టెంబరు రెండున ఉదయం తొమ్మిది గంటలకు సత్తుపల్లి చేరకుని స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10గంటలకు సతుపల్లి మండల అయ్యగారిపేటలో నూతనంగా నిర్మించిన మార్కెట్ గోదామును ప్రారంభిస్తారు.

11 గంటలకు సత్తుపల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ఫిస్‌సీడ్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నియోజకవర్గ రైతు సమన్వయ సమావేశంలో పాల్గొం టారు. మంత్రి తుమ్మల పర్యటన కోసం జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నీటిపారుదల శాఖ ఎస్ఈగా ధర్మా

ఖమ్మం కలెక్టరేట్ : నీటిపారుదలశాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈగా ధర్మా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం ఎస్ఈగా పనిచేస్తున్న మహేందర్‌రాజు ఈనెలాఖరున పదవీవిరమణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో నల్లగొండ నీటిపారుదల సర్కిల్‌లో ఎస్ఈగా పనిచేస్తున్న ధం

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్స్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో


డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి




ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



పదాలు గుర్తించండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. LDOR ▸ ....
3. ALPM ▸ ....
4. TLAL ▸ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▸ ....
2. అన్నతంత్యు ▸ ....
3. నీఅతివి ▸ ....
4. నంవమార్త ▸ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

వీడని సందిగ్ధం..

● మద్యం లైసెన్స్‌లకు ముగుస్తున్న గడువు ● డీనోటిఫైపై ఇంకా రాని స్పష్టత ● టెండర్‌దారుల్లో అయోమయం

ఖమ్మం కమాన్‌బజార్: నెలరోజుల్లో మద్యం దుకాణాల లైసెన్స్ గడువు ముగియనుంది. ఈ లోపు నూతన టెండర్లు ఆహ్వానించాల్సి ఉంది. కానీ పాత పద్ధతా లేక నూతన మద్యం విధానమా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇతర రాష్ట్రాల్లో నూతన విధానం అమలు చేసినప్పటికీ మిశ్రమ ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి డీనోటిఫైడ్ పద్ధతిని అవలంబించాలని మద్యం వ్యాపారులు కోరుకుంటున్నారు. జాతీయ రహదారుల పక్కన ఉన్న మద్యం దుకాణాలను తొలగించాలని ఇటీవల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నోటీసులు జారీచేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యల పోరాటాలు, పలువురు కోర్టులను ఆశ్రయించడంతో కార్పొరేషన్, మునిసిపాలిటీ ప్రాంతాల్లో డీనోటిఫైడ్ ద్వారా గానీ, కార్పొరేషన్, మునిసిపాలిటీ ప్రాంతాల్లో ప్రమాదాలు అంతగా జరగవన్న ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో రోడ్ల వెంట మద్యం దుకాణాలు ఉండొచ్చని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీచేసింది. అయితే రాష్ట్రప్రభుత్వాలు డీనోటిఫైడ్‌పై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. నెల రోజుల్లో లైసెన్స్‌లు ముగియనుండటంతో టెండర్‌దారుల్లో ఆందోళన మొదలైంది. రోడ్డవెంబడి ఉంటేనే వ్యాపారం జరుగుతుందని, 220నుంచి 500మీటర్ల లోపలికి వెళ్తే జనావాసాల మధ్య ఉండి ప్రజలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. అంతేగాక వ్యాపారాలు అంతగా జరగవని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి కూడా గండిపడే అవకాశం ఉందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగానే నూతన టెండర్లు వేయడానికి కూడా వ్యాపారులు వెనక్కు తగ్గే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.



పంజాబ్ తరహాలో డీనోటిఫైడ్ చేస్తేనే..

పంజాబ్ రాష్ట్రంలో డీనోటిఫైడ్ ద్వారా జాతీయ రహదారులను కార్పొరేషన్ పరిధిలో ఉంటే కార్పొరేషన్ రోడ్లుగా, మునిసిపాలిటీ పరిధిలో ఉంటే మునిసిపాలిటీ రోడ్లుగా గ్రామపంచాయతీ పరిధిలో ఉంటే పంచాయతీరాజ్ రోడ్లుగా డీనోటిఫై చేసి మద్యం దుకాణాలను రహదారుల వెంటే ఉండేలా ఆ రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదే తరహాలో రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని పలువురు మద్యం వ్యాపారులు కోరుతున్నారు. త్వరితగతిన డీనోటిఫై జరిగితేనే మద్యం వ్యాపారులు నూతన టెండర్లకు ముందుకొస్తారని పలువురు పేర్కొంటున్నారు.

రోడ్డపక్కన ఉంటేనే మరలా టెండర్లు వేస్తారు
జి. శ్రీనివాసరెడ్డి, వైన్, బార్స్ అసోసియేషన్ నాయకుడు



రోడ్డపక్కన ఉంటేనే మద్యం దుకాణాలకు టెండర్లు వేస్తాం. ఇప్పటికే ఎంతోమంది కోట్ల రూపాయలు ఖర్చుచేసి రెస్టారెంట్లను మోడ్రన్‌గా తీర్చిదిద్దుకున్నారు. ఇప్పుడు 500మీటర్లు లోపలికి వెళ్లాలంటే వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారు. ప్రభుత్వం వెంటనే డీనోటిఫైడ్ చేసి మద్యం వ్యాపారులను ఆదుకోవాలి.



వ్యాపారులకు, ప్రభుత్వానికి నష్టమే
బి. విష్ణు, వైన్, బార్స్ అసోసియేషన్ నాయకుడు

రహదారినుంచి 500మీటర్లు వెనుకకు జరిగితే వ్యాపారులకు నష్టం జరుగుతుంది. బిజినెస్ జరగకపోతే ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. జనావాసాల మధ్య ఉండి ఇబ్బందులు పడటం కంటే డీనోటిఫైడ్ ద్వారా రోడ్లవెంటే ఉంచేలా చర్య తీసుకుంటే అన్ని రకాలుగా మేలు.

ప్రక్షాళన దారిలో..

- 1నుంచి రైతు సమన్వయ సమితుల ఏర్పాటు..
- కార్యాచరణ సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ
- జిల్లాలో 102 రెవెన్యూ గ్రామాల్లో ఎంపిక
- ఇరు జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రిగా తుమ్మల

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, వ్యవసాయ విధానాన్ని పటిష్టం చేసే చర్యల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి జిల్లా వ్యవసాయశాఖ కసరత్తు ప్రారంభించింది. సమితుల నియామకానికి అవసరమైన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసే పనిలో అధికారులంతా బిజీగా ఉన్నారు. సెప్టెంబర్ 1నుంచి 9లోగా జిల్లాలోని 102 రెవెన్యూ గ్రామాల్లో సమితుల నియామకం పూర్తికానుంది. ప్రతి గ్రామానికి 15మంది రైతులను ఈ సమితిలో ఎంపిక చేయనున్నారు. ఇందులో 1/3మంది మహిళా రైతులతోపాటు ఆయా సామాజిక వర్గాల రైతులు కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యవసాయ, రెవెన్యూ, హార్టికల్చర్ తదితర శాఖల అధికారుల బృందం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భూమి పట్టా, స్థానికత, వ్యవసాయం పట్ల అనుభవం ఉన్న రైతులను ఈ సమన్వయ సమితుల్లో నామినేట్ చేయనున్నారు. ప్రభుత్వ నియామక సమితులు కావడంతో రైతు సమన్వయ సమితుల్లో గులాబీ మార్క్ కనబడే అవకాశం ఉంది. కమిటీల్లో అధికార పార్టీకి చెందిన రైతులు ఎక్కువగా ఉండే అవకాశముందన్న చర్చ జరుగుతోంది. గ్రామస్థాయిలో సమితులు దక్కించుకుంటేనే గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధితోపాటు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు ఈ కమిటీ చేతులపైనే సాగనుంది. గ్రామంలో 15మంది కమిటీ సభ్యులు, మండల సమితిలో 24మంది, జిల్లా సమితిలో 24మంది, రాష్ట్రస్థాయిలో 42మందిని నియమించనున్నారు. గ్రామ, మండల, జిల్లా మూడు స్థాయిల్లో నియామకం జరిగే రైతు సమన్వయ సమితుల నియామక పర్యవేక్షణ ఇన్‌చార్జ్ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు వ్యవహరించనున్నారు. ఆయా గ్రామాలు, మండలాల్లో, జిల్లాలో వ్యవసాయం పట్ల మక్కువ, సాగులో అనుభవం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆసక్తి ఉన్న రైతులను ఈ సమితుల్లో నియమించే అవకాశం ఉంది. జిల్లాలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న ఎకరానికి రూ.4వేలు పెట్టుబడి పథకంతోపాటు గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలకు అందించే సబ్సిడీలు, వ్యవసాయ పనిముట్లు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు రుణాలు అన్నింటినీ రైతు సమన్వయ సమితులు పర్యవేక్షణ చేయనున్నాయి. చాలామంది భూములను కౌలుకు ఇచ్చుకుని పట్టణాలకు వలస వెళ్లి వ్యాపారులు, ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయానికి సంబంధం లేకపోయినా రైతులుగా చెలామణి అవుతున్నారు. ఇటువంటి వారు కూడా బ్యాంకు నుంచి లక్షలాది రూపాయల

విద్యుత్‌శాఖలో మోగిన ఎన్నికల సైరన్

- 1989 తరువాత తొలిసారి ఎన్నికలు
- ఎనిమిదిన ఎన్నికలు... 16న కౌంటింగ్
- ప్రచారానికి సమాయత్తమవుతున్న యూనియన్లు

ఖమ్మం కమాన్‌బజార్:

విద్యుత్తుశాఖలో ఎన్నికల సైరన్ మోగింది. నెల క్రితం జరపాల్సిన ఎన్నిక వాయిదా పడి సెప్టెంబర్ 8న పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. 1989 ఎన్.టీ. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల తరువాత ఇంతవరకు విద్యుత్తుశాఖలో యూనియన్ ఎన్నికలు జరగలేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే దానికి అనుబంధ సంఘాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చేవారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి విద్యుత్తుశాఖలో ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. పోటీలో నిలిచే యూనియన్ల నాయకులు ప్రచారంలో బిజీగా మునిగిపోయారు. జెన్కో, ట్రాన్స్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్‌లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో 17,191 ఓట్లు ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3,102 ఓట్లు ఉన్నాయి. ఎన్‌టీఆర్ ప్రభుత్వంలో జరిగిన ఎన్నికల్లో 13 సంఘాలు ఓ వైపు ఉన్నప్పటికీ 1104 యూనియన్ మనవిజయం సాధించింది. ఆ తరువాత చంద్రబాబు ప్రభుత్వంలో ఎన్నికలు నిర్వహించకుండానే తెలుగునాడు కు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్‌ను రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘంగా ప్రకటించారు. 28ఏళ్ల తరువాత మళ్లీ ఎన్నికల సైరన్ మోగడంతో అన్ని యూనియన్లు నువ్వా... నేనా అన్నట్టుగా పోటీపడుతున్నాయి. రాష్ట్రంలో 1104, ఐఎన్‌టీయూసీ అనుబంధ 327కి ప్రధాన పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి. టీఆర్ఎస్ అనుబంధ టీఆర్ఎస్ కేవీ యూనియన్ పావులు కదుపుతూ తన బలాన్ని పెంచుకుని పోటీ ఇచ్చేస్థాయికి చేరింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీల అనుబంధ యూనియన్లు ఎవరికి మద్దతు ఇస్తారనేది స్పష్టం కాలేదు. జిల్లా కార్మిక శాఖాధికారి ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల్లో జన్‌కో పోలింగ్ స్టేషన్‌ను పాల్వంచలో ఏర్పాటుచేశారు. ట్రాన్స్‌కోకు సంబంధించి ఖమ్మం ఖానాపురం ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయంలో, ఎన్‌పీడీసీఎల్‌కు సంబంధించి మామిళ్లగూడెం ఎస్ఈ కార్యాలయం ఏదులాపురం ఏడీఈ కార్యాలయం, కూసుమంచి ఏడీఈ కార్యాలయం, కొత్త లింగాల ఏడీఈ కార్యాలయంలో, సత్తుపల్లి డీఈ కార్యాలయం, తల్లాడ కార్యాలయాల్లో పోలింగ్ జరగనుంది. 8వ తేదీ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. 16వ తేదీన హైదరాబాద్‌లో కౌంటింగ్ నిర్వహిస్తారు.

ఆన్‌లైన్ తప్పింది

(ఆంధ్రజ్యోతి-ఖమ్మం)

విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి వారి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.. కానీ ఈ ప్రక్రియ నిర్ణీత కాలంలో పూర్తికావడం దాదాపు అసాధ్యమే.. విద్యార్థుల ఆధార్‌ను ఆన్‌లైన్‌తో అనుసంధానం చేస్తే పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన సమాచారాన్ని ఎక్కడినుంచైనా తెలుసుకోవచ్చు. గతంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా చూపించేందుకు అక్రమాలకు పాల్పడేవారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యపై గందరగోళం ఉండేది. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థుల ఆధార్ నంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్ణయించింది. దీంతో ఏ విద్యార్థి ఏ పాఠశాలలో చదువుతున్నాడో సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాదు విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్పులు, వసతిగృహాలకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీలు కూడా నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తారు.

గతేడాది మొదలైన ప్రక్రియ

విద్యార్థుల ఆధార్ నెంబర్లను అనుసంధానం ప్రక్రియను ప్రభుత్వం గత ఏడాది ప్రారంభించింది. 2017-18విద్యాసంవత్సరానికి సంబంధించి మార్చి నెలాఖరున ప్రక్రియ ప్రారంభమైంది. జూన్‌లో పెద్ద మొత్తంలో విద్యార్థుల ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు సంబంధించిన ఆధార్‌ను ఆగస్టు 31లో ఆన్‌లైన్ నమోదు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇప్పటివరకు జిల్లాలో సగటున 80శాతం మాత్రమే ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అందులో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 90శాతం విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చేయగా, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం 80శాతం మాత్రమే ఆన్‌లైన్ చేశారు. పదుల సంఖ్యలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఇంకా నిర్లక్ష్య ధోరణిలో ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగానే 31వేల మంది విద్యార్థులున్న ప్రైవేటు పాఠశాలల్లో గతేడాది నుంచి ఇప్పటివరకు 80శాతం మాత్రమే ఆన్‌లైన్ పూర్తయిందని వాదన వినిపిస్తోంది.

రెండు రోజుల్లో 23వేల మంది..

జిల్లాలో మొత్తం 1,614 పాఠశాలలుండగా రెండు లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వాటిల్లో ప్రాథమిక పాఠశాలలు 873 ఉండగా వాటిల్లో లక్షా 17వేల 935మంది విద్యార్థులున్నారు. వాటిల్లో ప్రైవేటు పాఠశాలలు 34ఉండగా వాటిల్లో 2,450మంది విద్యార్థులున్నారు. 294 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా వాటిల్లో 30వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందులో 83ప్రైవేటు పాఠశాలల్లో 7వేల ఐదు వందల మంది విద్యార్థులున్నారు. ఉన్నత పాఠశాలల విషయానికొస్తే జిల్లాలో ఉండగా అందులో 51వేల మంది విద్యార్థులున్నారు. అందులో 174 ప్రైవేటు పాఠశాలలు ఉండగా వాటిల్లో 21వేలమంది విద్యార్థులున్నారు. వీటితోపాటుగా ఇతర సొసైటీల కింద మరో 15 పాఠశాలలున్నాయి. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి నెలాఖరులోగా ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉండగా ఇప్పటివరకు సగటున 80శాతం మాత్రమే ప్రక్రియ పూర్తయింది. ఇప్పటివరకు 1,59,436 మంది విద్యార్థులకు సంబంధించి ఆధార్ అనుసంధానం చేయగా బుధ, గురువారాల్లో 23, 671 మంది విద్యార్థులకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంది.

మధ్యాహ్న పథకానికి ఆధార్‌లింకు..

విద్యార్థులు పాఠశాలకు రానప్పటికీ మొత్తం విద్యార్థులకు భోజనం వండినట్టుగా లెక్కలు చూపుతున్నారన్న విమర్శలున్నాయి. కాగా ప్రస్తుతం విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడంతోపాటు మధ్యాహ్న భోజనానికి కూడా ఆధార్‌ను అనుసంధానం చేయనున్నారు. దాంతో ఆ పథకంలో జరిగే అవకతవకలకు చెక్‌పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. కాగా ఆధార్ అనుసంధానికి సంబంధించి గతంలోనే సర్వశిక్ష అభియాన్ అధికారులు పత్రాలను పాఠశాలలకు పంపించారు. అక్కడ నుంచి పూరించిన ఫారాలను మండల కేంద్రాల్లో డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విద్యార్థుల వివరాలతోపాటు ఆయా విద్యార్థులు ప్రభుత్వం నుంచి పొందే ప్రయోజనాలను కూడా నమోదు చేస్తారు. ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. ఈ వివరాలను విద్యార్థి ఆధార్ యూఐడీ నంబరుకు అనుసంధానం చేస్తారు. కాగా రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

మధిర: మధిర పట్టణంలోని 18వార్డులో ఆర్‌సీఎం చర్చి ముందు కల్వర్టు నిర్మాణానికి చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి మంగళవారం శంకుస్థాపన చేశారు. నగర పంచాయతీ జనరల్‌ఫండ్ నిధులనుంచి ఈకల్వర్టు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అన్నివార్డుల్లోనూ ప్రజలకు అవసరమైన సమస్యలను దశలవారీగా చేపట్టి పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ దిరిశాల వినోద, కౌన్సిలర్లు యర్రగుంట లక్ష్మి, యన్నంశెట్టి అప్పారావు, వేముల శ్రీను, తాండ్ర జ్యోతి, పుల్లూరి బాబు, ఏఈ శ్రీనివాసరావు, మొండితోక సుధాకర్ పాల్గొన్నారు.

జ్వరపీడితులకు మెరుగైన సేవలందించాలి

● నాగులవంచలో రోగులను పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్ కవిత

చింతకాని: గ్రామంలో జ్వరపీడుతులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత ఆదేశించారు. మండలపరిధిలోని నాగులవంచ గ్రామాన్ని మంగళవారం ఆమె సందర్శించి జ్వరపీడుతులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వైద్యులు నిత్యం రోగులను పరీక్షించాలని సూచించారు. పారుశుధ్యం మెరుగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నవాబ్‌పాషాను ఆదేశించారు. గ్రామంలో సోమవారం మృతిచెందిన బిల్లకంటి చిలకమ్మ డెంగ్యూ జ్వరంతో చనిపోలేదని, ప్రజలు భయాందోళనకు గురికావద్దన్నారు. అనంతరం గ్రామంలో జ్వరపీడుతలను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు పాము మరియమ్మ, ఎంపీపీ సామ్రాజ్యం, డీఎంవో రాంబాబు, ఈవోఆర్డీ రామయ్య, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, స్థానిక వైద్యసిబ్బంది, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, గురజాల హనుమంతురావు పాల్గొన్నారు.

బావి పూడ్చివేతకు చర్యలు
ఎంపీడీవో నవాబ్‌పాషా

మండలపరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనవున్న పురాతన బావి పూడ్చివేతకు యుద్ధప్రాదికన చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ఎంపీడీవో నవాబ్‌పాషా తెలిపారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో పాడుపడ్డ బావిలో వర్షపు నీరు, వ్యర్థపదార్థాలతో నిండిపోయి దుర్వాసన, దోమలు వృద్ధిచెందడంతో గ్రామంలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఎంపీడీవో పంచాయతీ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించి గ్రామస్థులు, ప్రజాప్రతానిధుల సహకారంతో బుధవారం బావిని పూడ్చాలని పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావును ఆదేశించారు. ఈకార్యక్రమంలలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు, ఈవోఆర్డీ రామయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



నాగులవంచ సబ్‌సెంటర్‌ల్లో జ్వరపీడుతులను పరామర్శిస్తున్న కవిత

పారుశుధ్య పనులు సరే...
వైద్య సదుపాయాలు ఏవీ...?
ఖమ్మం క్యూ కడుతున్న జ్వరపీడుతులు

మండలంలోని నాగులవంచ గ్రామాన్ని విషజ్వరాలు వణికిస్తున్నా జ్వరపీడుతులకు సరైన వైద్యసదుపాయాలు అందించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని సబ్‌సెంటర్‌లో చికిత్స పొందుతున్నవారు వైద్య పరీక్షలకోసం ఖమ్మం, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళుతున్నారు. వైద్యాధికారులు రోగులకు సరైన వైద్యసేవలు అందించడంలేదని గ్రామస్థులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వైద్యపరీక్షలకు వచ్చిన రోగులకు రక్తనాము నాలు తీసి ఫలితాలు వచ్చేసరికి రెండు, మూడు రోజులు పడుతోందని రోగులు వాపోతున్నారు. సోమవారం ఒక్క రోజే జ్వరపీడుతులు 11మంది ఖమ్మం వైద్య పరీక్షలకోసం వెళ్లారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్త పరీక్ష కేంద్రాన్ని స్థానికంగా ఏర్పాటుచేసి రోగులకు అవసరమైన వైద్యసదుపాయాలు అందించాలని కోరుతున్నారు.



పరిసరాలను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవి, ఇదే పాడుబడ్డ బావి

'ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు'

మధిర: విద్యార్థులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి విషసంస్కృతికి దూరంగా ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ బండారి కిషోర్, షీటీం ఏఎస్ఐ ఎం.నాగేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక సుశీల బీఈడీ కళాశాలలో బీఈడీ అధ్యాపక విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో ఈవ్‌టీజింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకేసుల వల్ల విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అశోక్, పూర్ణచందర్‌రావు, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, బాబూరావు, వెంకటముత్తయ్య పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రూరల్ ఎస్ఐ కిషోర్

న్యాయవాదుల నిరసన

మధిర: 2012కుముందు ఉన్న కేసులన్నీ డిస్పోజల్ చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వటం వల్ల పనిభారం పెరిగి వత్తిడికి లోనవుతామంటూ న్యాయవాదులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కోర్టు తీర్పును సమీక్షించాలని న్యాయవాదులు కోరారు. ఈ ఆందోళనను దశలవారీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సి.గోపాల్, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, దిరిశాల జగన్మోహన్‌రావు, నంబూరి జనార్థన్, జ్ఞానేష్, కట్టా పూర్ణ, ఈవీ.ప్రభాకర్, జింకల రమేష్, అవ్వా విజయలక్ష్మి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మధిర: గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల రమేష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదలచేయటంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేజీటూపీజీ వరకు ఉచిత విద్యను అమలుచేయటంతోపాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించటంలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు వి.మధు, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, కళ్యాణ్, వినోద్, వెంకటేశ్వరరావు, విజయ్, లక్ష్మణ్, సందీప్, రాకేష్, నరేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రెయినీ కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

చింతకాని: మండలకేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ట్రైనీకలెక్టర్ హనుమంతు గాంధీ సందర్శించారు. కార్యాలయంలో భూ రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూరికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూసిబ్బంది పాల్గొన్నాయి.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

ఉద్రిక్తతల నడుమ ముగిసిన పంట కాలువ వివాదం

బోనకల్: పరస్పర ఫిర్యాదులు, ఆందోళనల నడుమ ఎట్టకేలకు మంగళవారం రాపల్లి పంటకాలువ వివాదం ఉద్రిక్తల నడుమ ముగిసింది. తాటిబండ్ల అప్పారావు పొలంలో వైరా ప్రాజెక్టు కాలువను పూడ్చివేసి పంటలను సాగుచేస్తున్నారని అదే గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. స్పందించిన ఆయన ఆక్రమణలకు గురైన కాలువను పునరుద్ధరించాలని ఆదేశించారు. గతంలో పొలాల మధ్య నుంచి రెవెన్యూ రికార్డు ప్రకారం పంట కాలువవుంది. కాలక్రమేణా ఆకాలువను రెండు వైపులా ఉన్న రైతులు పూడ్చివేసి పంటలను సాగుచేస్తున్నారు. కింద పొలాల రైతులు తమకు నక్శ్యా ప్రకారం కాలువ కావాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆశ్రయించారు. సమస్య పరిష్కారం కాక గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలవగా ఆయన ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ, పోలీసు, వైరా ప్రాజెక్టు అధికారులు రాపల్లి పంటకాలువ వద్దకు వచ్చారు. రికార్డుల ప్రకారం కాలువ తీయిస్తుండగా మరికొంతమంది రైతులు ఒక్క రైతు పొలంలోనే కాకుండా కాలువ ఆక్రమించిన రైతులందరి పొలాల్లో తవ్వకాలు జరిపించాలని డిమాండ్‌చేశారు. కాలువ తీస్తుండటంతో కౌలు రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు రైతులను శాంతింపజేయడంతో ఎట్టకేలకు వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుదర్శన్‌రావు, ఎస్ఐ వి.శ్రీనివాస్, వైరా ప్రాజెక్టు డీఈ శ్రీనివాస్, సర్వేయర్ వెంకటరత్నం, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.



కాలువ తీయిస్తున్న అధికారులు, అధికారులు, రైతుల మధ్య వాగ్వాదం

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	ఫిదా
● వాసవి	అర్జున్‌రెడ్డి

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొణిజర్ల: మండల పరిధిలోని జంపాల్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పాఠశాల హెచ్‌ఎం గోపాలరావు, ఎస్ఎంసీ చైర్మన్ రోజా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యను, ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజనాన్ని వినియోగించుకోవాలని, పేర్కొన్నారు. చిన్నతనం నుంచే మంచి అలవాట్లతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవాలని, సమాజం గర్వించే విధంగా ఎదగాలని తెలిపారు.

సినిమాలు

వైరా- వాసవీ
నేనే రాజు- నేనే మంత్రి
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
నేనే రాజు- నేనే మంత్రి

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

ఏన్కూరు: మండల పరిధిలోని గంగులనాచారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 34మంది విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రెండుజతల చొప్పున యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటముత్తమ్మ, ప్రధానోపాధ్యాయుడు నిమ్మతోట జాన్, ఎస్ఎంసీ చైర్మన్ చౌదరి, వైస్‌చైర్‌పర్సన్ చెంచు లక్ష్మి, ఉపాధ్యాయులు బాబు, శైలజ, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ వెంకటముత్తమ్మ

పీవీ సింధును ఆదర్శంగా తీసుకోవాలి

వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ ● ఉల్లాసంగా మండలస్థాయి క్రీడలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే



ఖోఖో, కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

వైరా: క్రీడాకారిణి పీవీ.సింధును ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ సూచించారు. వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడురోజులపాటు మండలస్థాయిలో అండర్-14, అండర్-17 బాలబాలికల పాఠశాలల క్రీడలను మంగళవారం ఎమ్మెల్యే మదన్‌లాల్ ప్రారంభించారు. ఈసంద్భంగా ప్రధానోపాధ్యాయురాలు పొరుపల్లి జయలక్ష్మి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. క్రీడలు మానసిక ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, ఆయుప్రమాణాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పీవీ.సింధును ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో ఎదగాలని కోరారు. ఎంపీపీ బొంతు సమత, వైస్ఎంపీపీ తస్నీరు జ్యోతి, సర్పంచ్ బాణోతు వాలి, ఎంపీటీసీ సభ్యుడు ముళ్లపాటి సీతారాములు, ఎంపీడీవో బి.మల్లీశ్వరి, లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా తహసీల్దార్ కోట రవికుమార్, సీఐ నాయుడు మల్లయ్యస్వామి, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛపాఠశాల హెచ్ఎంకు సన్మానం

జాతీయ స్వచ్ఛ పురస్కారానికి ఎంపికైన మండలంలోని గండగలపాడు ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ సందర్శించారు. జాతీయస్థాయి స్వచ్ఛపాఠశాల అవార్డుకు ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామస్తులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు వీరకుమారిని సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు వాలి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ నాగేంద్ర, ఉపాధ్యాయులు హరిబాబు, కృష్ణవేణి, రవికుమార్, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, ఇమ్మడి వీరభద్రం పాల్గొన్నారు.

ఆర్ఎం వ్యాక్సిన్ ప్రచార పత్రాల విడుదల

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ ప్రచారం కోసం తయారుచేసిన ప్రచార పోస్టర్లను మంగళవారం వైరాలో ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ విడుదల చేశారు.

రూ.15వేల గుట్కాల పట్టివేత

వైరా: మండలంలోని గన్నవరంలో ఓ కిరాణా దుకాణంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. దారా మల్లిఖార్జున్‌రావు కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉన్న రూ.15వేల విలువైన గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. మల్లిఖార్జున్‌రావుపై కేసు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ జె.నదానిరంజన్, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

కొణిజర్ల హస్కూల్‌లో జాతీయ క్రీడాదినోత్సవం

కొణిజర్ల: కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా పీడీ దొండపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాకీ విజార్డ్ ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామాల పుల్లయ్య, బోధనా సిబ్బంది కలిసి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కీర్తిని కొనియాడారు. అనంతరం పాఠశాల పీడీ శ్రీనివాస్ జూడో క్రీడపై విద్యార్థులతో ప్రదర్శనను చేపించారు. ఈ సందర్భంగా పీడీ ధ్యాన్‌చంద్ కృషిని కొనియాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదువుతో పాటు క్రీడలపై కూడ ఆసక్తి చూపాలని తెలిపారు. మండల స్థాయి పాఠశాలల క్రీడల ఎంపిక ఆగష్టు 30న బుధవారం కొణిజర్ల నందు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

సీపీఎస్ విధానంతో 1.20లక్షల మంది ఆందోళన

● ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైదులు

వైరా: రాష్ట్రంలో సీపీఎస్ విధానం వలన 1.20లక్షలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు తెలిపారు. మంగళవారం వైరాలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి సమావేశంలో సైదులు మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీఎం వెంటనే నిర్ణయం తీసుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూర్వక విధానాన్ని నిరూపించుకోవాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల ఒకటిన ఖమ్మం పెవిలియన్‌గ్రౌండ్‌లో గ్రౌండ్ నుంచి మొదలయ్యే ర్యాలీ ఆతర్వాత జరిగే ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు ఏ.సుధాకర్, రామకృష్ణ, టీపీటీఎఫ్ నాయకులు వి.రాంబాబు, ఆకుల వెంకటేశ్వర్లు, ఏ.వీరచారి, ఎస్టీఎఫ్ నాయకులు ఎస్.రాధాకృష్ణ, షేక్.మన్సూర్, పి.ఉపేంద్రరావు, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైదులు

'సీజనల్ వ్యాధులను అరికట్టాలి'

కొణిజర్ల: గ్రామాల్లో సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరుతూ మంగళవారం పీవైఎల్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ నాయకుడు లాల్‌మియా మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని వ్యాధులు వస్తున్నా స్వచ్ఛతపైపు దృష్టి పెట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కలుషితమైన తాగునీరు అందిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కోరారు. మండల పరిధిలోని ఉప్పలచలక, సింగరాయపాలెం, క్రాంతినగర్, రామనర్సయ్యనగర్ తదితర గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కార్యదర్శి సంగదేవ, కృష్ణ, లక్ష్మణ్, వెంకన్న, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

న్యూలిటిల్‌ఫ్లవర్‌లో మాతృభాషా దినోత్సవం

వైరా: వైరాలోని న్యూలిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జన్మదినోత్సవాన్ని మాతృభాషా దినోత్సవంగా జరిపారు. ఈ సందర్భంగా తెలుగుభాష గొప్పతనం, ప్రపంచవ్యాప్తంగా తెలుగుకు ఉన్న ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు చేసిన పొగడ్తల గురించి పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భూమేశ్వరరావు, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూవ్, ఏవో నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాతృభాష గురించి వివరిస్తున్న ఉపాధ్యాయుడు

ఏన్కూరులో ఘనంగా జ్యోతిర్లింగార్చన

ఏన్కూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి ఏన్కూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో లింగాకారంలో దీపాలు వెలిగించారు. టీఎల్‌పేటలో అన్నదానం నిర్వహించారు. తొలుత వినాయకుని దగ్గర పూజా కార్యక్రమాలు చేశారు. ఏన్కూరులో జరిగిన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



ఏన్కూరులో లింగాకారంలో దీపాలు వెలిగించిన దృశ్యం

ఆరుగురి బైండవర్

కారేపల్లి: తహసీల్దార్ కార్యాయలంలో సోమవారం ఆరుగురిపై బైండవర్ కేసులు నమోదు చేశారు. మండల ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో సారా, గుట్కలు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదుచేసి తహసీల్దార్ తేళ్ల శ్రీనివాస్‌రావు ఎదుట హాజరుపరిచినట్లు ఎక్సైజ్ ఎస్ఐ చిరంజివి తెలిపారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కారేపల్లి: వైరా ఎమ్మెల్యే బాణోత మదన్‌లాల్ బుధవారం మండలంలో పర్యటిస్తారని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురావూరిశ్రీనివాస్ మంగళవారం ఒప్రకటనలో తెలిపారు.ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో 17 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీచేస్తారని అక్కడనుంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటరని రావూరిశ్రీనివాస్ తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

కారేపల్లి: మండలకేంద్రంలోని బీసీ కాలనీకిచెందిన ప్రేమజంట మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. కాలనీకి చెందిన ఉదయ్, రాజేశ్వరి పక్కపక్క ఇళ్లలో ఉంటున్నారు. వీరు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు.పెళ్లిచేయాలని వారు ఇరువురు తమతల్లిదండ్రులను కోరారు. అయితే వీరి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో మంగళవారం కారేపల్లి సీఐ సాంబరాజును అ శ్రయించారు.ఇద్దరూ మేజర్‌కావడంతో వారి తల్లిదండ్రులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి స్టేషన్‌లో ప్రేమ వివాహం జరిపించారు.



స్టేషన్‌లో వివాహం చేసుకున్న దృశ్యం

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతొవన్ డి) ఫారడే
సమాధానం: సి
వివరణ: బీతొవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారెట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. **భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?**
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. **భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?**
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3. **భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. **భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?**
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. **భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. **కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?**
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. **భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. **రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?**
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. **రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. **రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. **భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?**
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. **రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. **రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?**
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. **రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?**
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. **రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?**
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. **షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. **పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. **రాష్ట్రపతి పదవీకాలం?**
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. **రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?**
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. **రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?**
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. **లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?**
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. **రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?**
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. **1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?**
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. **రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?**
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. **రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?**
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. **రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?**
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?**
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. **మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?**
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. **ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?**
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. **ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?**
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. **80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?**
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. **ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?**
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. **భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?**
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. **తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?**
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. **భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?**
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. **భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. **భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?**
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. **ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. **భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. **సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. **ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?**
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. **రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?**
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. **ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?**
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. **రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?**
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. **ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?**
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. **జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?**
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. **రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?**
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. **ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?**
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. **భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సుందరయ్యనగర్ నుంచి ఓ గర్భిణిని మంచంపై మోసుకెళ్తున్న ఆదివాసీలు



పురిటినొప్పులతో బాధపడుతున్న అనితను ఎద్దులబండిలో ఏడుమెలికలవాగును దాటిస్తున్న దృశ్యం

అడవి బిడ్డల.. అరణ్య రోదన

సరైన రవాణా సౌకర్యం లేక.. వైద్యం అందక అవస్థలు

పురిటినొప్పులొస్తే.. మంచాలపై మోసుకెళ్లాల్సిన దుస్థితి

పినపాక: ప్రభుత్వాలు మారుతున్నాయ్.. పాలకులు మారుతున్నారు... కానీ ఆదివాసీల తల'రాత' మాత్రం మారడం లేదు. స్వచ్ఛభారత్.. స్వచ్ఛతెలంగాణ... పాలకుల నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. అభివృద్ధిలో వెలిగిపోవడమేమో గానీ.. పారిశుధ్య నిర్వహణలో మాత్రం అట్టగుడు స్థాయిలోనే ఉంటున్నాయి. భద్రాద్రి ఏజెన్సీలోని వలస ఆదివాసీ గ్రామాల్లోని ఇళ్ల పరిసరాలను చూస్తే ఇది స్పష్టమవు తుంది. ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాలకు.. గ్రామాలు బురదమయమయ్యాయి. ఎక్కడి మురుగుఅక్కడే నిల్వఉండటంతో దోమలు వృద్ధిచెంది ప్రజలు రోగాల పాలవుతున్నారు. మౌలిక వసతుల కల్పనపై ప్రజాప్రతినిధులు గానీ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆదివాసీలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల నుంచి బయట ప్రాంతాలకు వెళ్లాలన్నా.. రావా లన్నా కాలిబాటను ఏర్పాటు చేసుకున్నామని, పాలకులు మాత్రం తమపై శీతకన్ను వేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక తాగునీటి కోసం అడవుల్లోని వాగులు, వంకలు, చెలమలకు వెళ్లి.. బిందెల్లో తెచ్చుకుంటున్నామని వివరిస్తున్నామన్నారు.

మంచమే వారికి 108 వాహనం

ఓ వైపు పురిటినొప్పులు.. మరో వైపు ఎడతెరిపి లేని వాన వైద్యం అత్యవసరమని తెలిసినా దిక్కుతోచని పరిస్థితి. ఆరు కి.మీ. దూరంలో ప్రభుత్వ ఆసుపత్రి. బురదమయంగా ఉన్న రహదారి.. రవాణా సౌకర్యం లేని దుస్థితి. గత్యంతరం లేక మంచమే 108గా మారింది. ఐదు కి.మీ. అలాగే మోసుకు రావాల్సిన పరిస్థితి. ఇలా సరైన వైద్య సౌకర్యాలు లేక ఆదివాసీలు అరణ్య రోదన అనుభవిస్తున్నారు.

తల్లడిల్లిన తల్లి

పురిటి నొప్పులతో నాలుగు కిలోమీటర్లు ఎద్దులబండిపై ప్రయాణం

కిన్నెరసాని, ఏడుమెలికలవాగులను దాటేందుకు ఇబ్బందులు

రెండు గంటల పాటు నరకయాతన

గుండాల: అమ్మా అనే పిలుపును అందుకునే క్రమంలో మన్యం వనితలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. సరైన వైద్యం అందే పరిస్థితి లేకపోవడంతో నిండు గర్భిణులు తల్లడిల్లుతున్నారు. బురద రహదారులు, మార్గం మధ్యలో పొంగుతున్న వాగులు, వంకలు.. ఫలితంగా గ్రామాల్లోకి 108 వాహనాలు వెళ్లని పరిస్థితి. దీంతో గర్భిణీలను పీహెచ్‌సీలకు తీసుకొచ్చేందుకు నరకయాతన పడుతున్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని ఎలకలగడ్డ గ్రామానికి చెందిన ఇర్ప అనితకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. కానీ ఏడుమెలికలవాగు పొంగుతుండటంతో ఆ108 వాహనం గ్రామంలోకి వచ్చే వీలు లేకుండా పోయింది. దీంతో అనితను ఏడుమెలికల వాగు వరకు ఎడ్లబండిపై రావాలని సూచించడంతో కుటుంబ సభ్యులు అనితను ఎడ్లబండిపై గుండాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మార్గం మధ్యలోని కిన్నెరసానిని దాటించారు. అక్కడి నుంచి మరో మూడు కిలోమీటర్లు బురద రహదారిలో ఎడ్లు కదలలేక పోవడంతో, ఎడ్లబండిపై గంటన్నరకు పైగా ప్రయాణం చేసి, ఏడుమెలికలవాగు వద్దకు తీసుకొచ్చి.. అక్కడి నుంచి 108లో గుండాల పీహెచ్‌సీకి తరలించారు. అలా ఎన్నో అవరోధాలను అధిగమించి పీహెచ్‌సీలో చేర్చిన 30నిమిషాల్లోనే అనిత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

మహిళను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు నర్సాపురం-గుండాల మధ్య మల్లన్నవాగు దాటిస్తున్న కుటుంబ సభ్యులు



● వైద్యం కోసం...

పల్లెజనం వైద్యం కోసం నానా అవస్థలు పడుతున్నారనడానికి ఈ చిత్రమే నిదర్శనం. వాగులు పొంగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి రవాణా కష్టతరమవుతోంది. గుండాల మండలం నర్సాపురానికి చెందిన సనప కుమారికి బీపీ తగ్గింది. దీంతో ఆమెను మంగళవారం గుండాల పీహెచ్‌సీకి తీసుకెళ్లేందుకు 108వాహనం వచ్చే అవకాశం లేక పోవడంతో.. కుటుంబసభ్యులు.. మల్లన్నవాగును దాటించి గుండాల పీహెచ్‌సీకి తరలించారు. ప్రతీ వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు గిరిజనులకు సర్వసాధారణమైపోయాయి.

ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సభ్యులు

ఖమ్మంటౌన్: ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సభ్యులు మంగళవారం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిని సం దర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని పీపీటీ సీటీ కౌన్సెలింగ్ సెంటర్ ల్యాబ్‌లను తనిఖీచేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా బృందం లీడర్ డాక్టర్ ఉజ్వల్‌రాజ్ మాట్లాడుతూ తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ, సిఫలిస్‌వైరస్ సోకకుండా కేంద్ర ప్రభుత్వం వైద్యపరమైన చర్యలు చేపడుతుందన్నారు. అనం తరం యునిసెఫ్ కన్సల్టెంట్ అపర్ణ వ్యాధిగ్రస్థుల డేటాను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.శ్రీనివాసరావు, డాక్టర్‌పి.కమల, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం మేనేజర్ బి.సత్యకుమార్, పీపీటీసీటీ కౌన్సిలర్ సీత, ల్యాబ్ టెక్నిషియన్ ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యులు

క్రీడారంగ అభివృద్ధికి రూ.రెండు కోట్లు

● ఎమ్మెల్యే పువ్వాడ ● ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

ఖమ్మం మయూరి సెంటర్: ఖమ్మంకార్పొరేషన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వందకోట్ల నిధులనుంచి సర్దార్‌పటేల్ స్టేడి యం ఆధునీకరణకు రూ.2కోట్లు కేటాయించనున్నట్టు ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. హాకీ క్రీడారంగ కోహినూర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నేషనల్‌డే సందర్భంగా మంగళవారం స్థానిక సర్దార్‌పటేల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా స్టేడియానికి రూ.3కోట్లు నిధులు ప్రత్యేకంగా కేటాయించినట్టు తెలిపారు. రూ.80లక్షలతో క్రీడాకారులకు డార్మెటరి, బాస్కట్‌బాల్, సింథటిక్ కోర్టుతోపాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు. క్రీడల ముగింపు సందర్భంగా జిల్లా ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత పాల్గొని మాట్లాడారు. విద్యార్థులలో మానసికోల్లాసానికి క్రీడలు ఎం తో దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ పాపాలాల్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీవైఎస్‌వో పరందామిరెడ్డి, డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, కార్పొ రే టర్ చావానారాయణరావు, వెంకటేశ్వర్లు, పోట్లవీరేందర్, సిరిపురం సుదర్శన్‌రావు, పాల్గొన్నారు.



ధ్యాన్‌చంద్ ఫోటోకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ప్రకృతిపై దృష్టి పెట్టి..

మట్టి విగ్రహం నిలబెట్టి..





కొత్తగూడెం కూలీలైన్ ఏరియాలో మట్టిగణపతి సన్నిధిలో భక్తులు



లక్ష్మీదేవిపల్లి పంచాయతీ బొడ్రాయికాలనీలోని మట్టివిగ్రహం



లక్ష్మీదేవిపల్లి పంచాయతీ ప్రశాంతినగర్‌లో..

ఓ వైపు గణపతిపై భక్తిని ప్రదర్శిస్తూనే.. మరోవైపు పర్యావరణంపై తమకున్న బాధ్యతను చాటిచెప్పేవారి సంఖ్య పెరుగుతోంది..! ఈ ఏడాది ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాలే ఆ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. రసాయన విగ్రహాల వల్ల ప్రకృతికి కలిగే నష్టాన్ని, మట్టి ప్రతిమలతో కలిగే మేలును స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు సైతం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారం కాస్త ఫలించిందనే చెప్పొచ్చు. ఈ ఏడాది ఇరు జిల్లాల్లో సుమారు 250 మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు అంచనా. ఖమ్మం నగరంలోనే వందకు పైగా నిలబెట్టారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా చక్కని ఆకృతుల్లో ఉన్న విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవ కమిటీలన్నీ ఇదే విధానాన్ని అనుసరిస్తే.. రానున్న రోజుల్లో మట్టి విగ్రహాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో అందరూ మట్టి వినాయకున్నే పూజించాలని కోరుకుంటూ మట్టి గణేష్‌కి జై...

- ఖమ్మం సాంస్కృతికం / కొత్తగూడెం సాంస్కృతికం



కొత్తగూడెం కూలీలైన్ ఏరియాలో..



ఖమ్మంలోని సాయిబాబా టెంపుల్ రోడ్డులో..



ఖమ్మంలోని మామిళ్లగూడెంలో...



ఖమ్మంలోని వివేకానంద స్కూల్ దగ్గర..



ఖమ్మంలోని బస్‌డిపో వెనుక..




ఖమ్మంలోని మమతా కాలేజీ రోడ్డులో..



ఖమ్మంలోని టీడీపీ ఆఫీస్ దగ్గర..





ఖమ్మం డీఎస్పీ ఆఫీసు రోడ్డులో..

అందరూ సహకరించాలి..

వినోద్ లహోటీ, స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షుడు



మట్టి విగ్రహాల ఏర్పాటుకు అందరి సహకారం ఎంతో అవసరం. విస్తృత ప్రచారం చేశాం. వచ్చే ఏడాది మట్టి విగ్రహాలు నిలబెట్టేలా కమిటీ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం కూడా సహకరించాలి. ప్రజాప్రతినిధులూ భాగమవ్వాలి.

లాభాపేక్ష లేకుండా అందిస్తాం..

కీసర జయపాల్‌రెడ్డి, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి



ఎలాంటి లాభాపేక్ష లేకుండా జిల్లావ్యాప్తంగా మట్టి విగ్రహాలను అందిస్తాం. అంతటా మట్టి విగ్రహాలను నిలబెట్టేలా చేయాలన్నదే మా ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం చాలా కృషి చేస్తున్నాం. భక్తులూ సహకరించాలి.

ప్రకృతిని కాపాడాలి..

మొత్కూరి నారాయణరావు, స్తంభాద్రి సమితి గౌరవాధ్యక్షుడు



ప్రకృతిని కాపాడటం అందరి బాధ్యత. అందుకే మా వంతుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాల ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలను నిర్వాహకులకు వివరిస్తున్నాం.

ప్రభుత్వం తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలి..

ప్రసన్నకుమార్, స్తంభాద్రి ఉత్సవ సమితి కోశాధికారి



ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. దీనివల్ల నిర్వాహకులపై ట్రాన్స్‌పోర్టు ఇబ్బంది పడకుండా ఉంటుంది. మట్టి విగ్రహాల ఏర్పాటులో ఖమ్మం జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నదే ఆకాంక్ష.



విద్యార్థులు కావలెను!

- డిగ్రీలో తగ్గుతున్న ప్రవేశాల సంఖ్య
- ఈ ఏడాది మరీ అధ్వానం
- కొత్త కోర్సుల ఏర్పాటు లేకపోవడమే కారణం
- కేయూ పరిధిలో 26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు
- ప్రక్షాళన అవసరముంటున్న అధ్యాపకులు

భద్రాచలం: డిగ్రీవిద్యపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారు. ఏటా తగ్గుతున్న ప్రవేశాలే ఇందుకు నిదర్శనం. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 292 కళాశాలలున్నాయి. 1, 25, 137 సీట్లున్నాయి. సీట్ల భర్తీ పూర్తయింది. ఇటీవలే మూడో విడత కార్యక్రమం పూర్తి చేశారు. మూడు విడతల్లో 43,203 మంది డిగ్రీలోని ఆయా కోర్సుల్లో ప్రవేశం పొందారు.

నిర్వాహకులు కోరితే..

డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు చేరకపోవంతో పలు కళాశాలల యాజమాన్యాలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులను సంప్రదించారు. గడువును పెంచాలని కోరారు. ఫలితంగా విద్యా మండలి మూడో విడత ప్రశేశాలకు పచ్చ జెండా ఊపింది. 19న మూడో విడత కార్యక్రమం పూర్తయింది. అయినా.. ఆశించిన ఫలితం లేదు. 'మా అమ్మా నాన్నలు చాలా కష్టపడి నన్ను చదివిస్తున్నారు. నా మిత్రులంతా డిప్లొమా చదివారు. ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీల్లో పని చేస్తున్నారు. నెలకు రూ. పది నుంచి రూ. పదిహేను వేల వరకు సంపాదిస్తున్నారు. ఈక్రమంలోనే నేను డిగ్రీ మధ్యలో మానేశా. డిప్లొమాలో చేరానని' పేరు ప్రచురించేందుకు ఇష్టపడని ఓ విద్యార్థి 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నాడు.

తరగతులు ప్రారంభమైనా..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 ప్రభుత్వ, 63 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలున్నాయి. గత నెల మూడున డిగ్రీ తరగతులు ప్రారంభమయ్యాయి. ఒకవైపు బోధన సాగుతున్నా.. ఇటీవలే ప్రవేశాలు పూర్తవడం గమనార్హం. సెమిస్టర్ విధానం నేపథ్యంలో చివరి విడతలో ప్రవేశాలు పొందిన వారు దాదాపు 45 రోజుల బోధన అందదు. వీరికి పాఠాలు ఎలా చెప్పాలో అర్థం కావడంలేదని అధ్యాపకులు అంటున్నారు.

ఇంజనీరింగ్, మెడిసిన్‌పైనే దృషి

ఇంటర్ పూర్తయ్యాక ప్రతిభావంతులైన విద్యార్థులు మెడిసిన్ లేదా ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. వాటిల్లో సీట్లు రాని వారు డిగ్రీని ఎంచుకుంటున్నారని తెలుస్తోంది. వారిలో కూడా అధ్యాపకులు చెబుతున్న పాఠాలను విని అర్థం చేసుకునే వారు కొద్ది మంది మాత్రమే. అందుకే ఏటా డిగ్రీలో ఉత్తీర్ణతశాతం దారుణంగా పడిపోతోంది.

26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు

ఆన్‌లైన్ విధానం(దోస్త్) ద్వారా ప్రవేశాలు మొదలైనప్పటి నుంచి కళాశాలల్లో భారీగా సీట్లు మిగులుతున్నాయి. ఈ ఏడాదీ అదే కథ పునరావృతమైంది. 26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు నమోదయ్యాయి.

భారీగా సీట్ల మిగులు...

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 292 కళాశాలలున్నాయి. 1,25,137 సీట్లున్నాయి. ఉమ్మడి ఖమ్మంలో 13 ప్రభుత్వ, 65 ప్రైవేట్ కళాశాలున్నాయి. మూడో విడత కౌన్సెలింగ్ ముగిసే నాటికి భారీగా సీట్లు మిగిలాయి. ఇందులో ప్రభుత్వాని కన్నా ప్రైవేట్ కళాశాలల్లోనే సీట్లు మిగిలిపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో సీట్ల సంఖ్యతో పాటు కాలేజీల సంఖ్యను సగానికి తగ్గించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

సీబీఎస్ఈని పూర్తిస్థాయిలో అమలు చేయాలి

ఎన్. గోపి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్



సీబీఎస్ఈని పూర్తిగా అమలు చేయాలి. సమాజానికి అవసరమైన కోర్సులు నిర్వహించాలి. ఉన్నత విద్యామండలి చైర్మన్ 25 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన తరగతులుమూసివేయాలన్నారు.

పరిపూర్ణమైన విద్యనభ్యసిస్తే ఉద్యోగాలకు డోకా లేదు

బి.శ్రీనివాస్, ఆంగ్ల అధ్యాపకులు, భద్రాచలం



కేవలం పరీక్షలను దృష్టిలో ఉంచుకొని చదవడం సమంజసం కాదు. డిగ్రీలో పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి చదివితే ఉద్యోగాలకు ఎంపిక అవుతారు. ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సులకు ప్రాధాన్యమివ్వాలి.

గ్రామీణస్థాయి విద్యార్థులకు ఆన్‌లైన్‌తో ఇబ్బందులు

బి.వరప్రసాద్, పీజీ విద్యార్థి, భద్రాచలం



ఆన్‌లైన్ ప్రవేశాలతో దరఖాస్తుపై అవగాహన లేక గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అలాగే దరఖాస్తు చేసుకున్న గ్రూపులో కాకుండా మరో గ్రూపులో సీటు రావడంతో కొంతమంది డిగ్రీలో చేరలేదు.

డిటెంక్షన్ విధానంతో విద్యార్థుల్లో భయం

కె.సాహితి, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం, భద్రాచలం



40 శాతం మార్కులు వస్తేనే ఉత్తీర్ణత అని లేదంటే డిటెంక్షన్ విధానంతో అదే తరగతి చదవాలని సరికొత్తగా నిబంధనలు రావడంతో విద్యార్థుల్లో భయం నెలకొంది. డిగ్రీ చదివేందుకు భయపడుతున్నారు.

ఏడాదిలో పంచాయతీ..?

- వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి ఎన్నికలు?
- తెలంగాణ రాష్ట్రంలో మెదటిసారిగా..
- ఈవీఎంల వినియోగానికి కసరత్తు?
- ఖమ్మంలో నేడు రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష

ఖమ్మం కలెక్టరేట్: వచ్చే ఏడాది ఈ సమయానికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సమరం మొదలు కానుందా..? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. అన్ని కుదిరితే వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం నుంచి ఇప్పటికే ఆదేశాలు రాగా.. ఎన్నికల అధికారి నాగిరెడ్డి నేడు ఖమ్మంలో ఉమ్మడి జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. పంచాయతీ ఎన్నికల కోసం తీసుకోవాల్సిన చర్యలు, సన్నాహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో వినియోగించాల్సింది బ్యాలెట్ బాక్సులా..? లేక ఈవీఎంలా..? అనే అంశంపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాపై కసరత్తు చేపట్టారు. మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ ఓటర్ల సర్వే ఇంటింటికీ చేపడుతున్నారు. ఇది కూడా దాదాపు 60శాతం పూర్తికావచ్చింది. అక్టోబర్‌నాటికి ఓటర్ల తుదిజాబితా అధికారులు ప్రకటించనున్నారు.

రాష్ట్రంలో తొలి పంచాయతీ ఎన్నికలు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికలు ఇవి. దీంతో.. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు, సిబ్బంది అవసరం, తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. ఓటర్ల లెక్క తేలిన తర్వాత గ్రామాల వారిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, కొత్తముసాయిదా ప్రకారం పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి సన్నాహాలు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి నివేదించిన తర్వాత.. సంఘం ఆదేశాల మేరకు గ్రామాల కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఈ ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తిచేసే అవకాశం ఉంది.

పంచాయతీలుగా తండాలు..

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చే విధానంపై కూడా ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో 427 పంచాయతీలు ఉండగా.. తండాలు పంచాయతీలుగా మార్చితే కొత్తగా ఏర్పడే పంచాయతీలు 65వరకు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రస్తుతం 205 పంచాయతీలు ఉండగా.. 137 తండాలకు పంచాయతీల యోగం పట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే.. మేజర్ పంచాయతీల జనాభా ఆధారంగా కూడా కొత్తగా పంచాయతీలను ఏర్పాటు చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. అదే జరిగితే.. మేజర్ పంచాయతీలూ విడిపోయి, కొత్త పంచాయతీలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.



భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల మ్యాప్

- ఖమ్మం జిల్లాలో మొత్తం పంచాయతీలు: 207
- తండాలను పంచాయతీలుగా గుర్తిస్తే ఏర్పడే కొత్త పంచాయతీలు :65
- భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పంచాయతీలు: 205
- తండాలను పంచాయతీలుగా మారిస్తే ఏర్పడే కొత్త పంచాయతీలు: 137
- ఖమ్మం జిల్లా ఓటర్లు : (2011 లెక్కల ప్రకారం)
- పురుషులు : 5,17,364
- స్త్రీలు:5,29,759
- మొత్తం :10,47,177
- భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఓటర్లు:
- పురుషులు:4,80,176
- స్త్రీలు :4,89,601
- మొత్తం: 9,69,824

మందు బాబులకు రూ. 40,900 జరిమానా

క్రైం: మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి రూ. 40900 జరిమానా విధించారు. ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నగరంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారికి మంగళవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారికి కోర్టుకు రిమాండ్ చేయగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూ. 40,900 జరిమానా విధించారు.

సినిమాలు

● ఆదిత్య	వీఐపీ - 2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	అర్జున్‌రెడ్డి
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	వివేకం
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- **ఉదయం** : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్ఈఎల్)
- **మధ్యాహ్నం** : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- **సాయంత్రం** : 4.30, 6.00
- **రాత్రి** : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- **ఉదయం** 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- **విచారణ** : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

ఎంఆర్ టీకాలు వేయని పిల్లలను గుర్తించాలి

డీఎంహెచ్‌వో కొండల్‌రావు

టౌన్: జిల్లాలో ఎంఆర్ టీకాలు ఇవ్వని పిల్లల సంఖ్యను గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండల్‌రావు కోరారు. మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంపై మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో కోర్ ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ లక్ష్యం 80 శాతం మాత్రమే పూర్తైందని అన్నారు. అయితే వచ్చే నెల 4వ తేదీ వరకు పూర్తి లక్ష్యం సాధించాలన్నారు. పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ తీసుకోని పిల్లల జాబితా తయారు చేయాలని డీఎంహెచ్‌వో కోరారు. డీఈవో, ఐసీడీఎస్ పీడీ ఆ జాబితాలు తయారు చేయించి తమకు అందజేయాలన్నారు. దానికి అనుగుణంగా ఆ పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు ప్రణాళిక తయారు చేస్తామన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి. మాలతి మాట్లాడుతూ పాఠశాలలకు, అంగన్‌వాడీలకు గైర్హాజరై టీకాలు వేయించుకోని పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉంటే మొబైల్ టీమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ ఆర్. వరలక్ష్మి, కల్లూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎల్. భాస్కర్, ఎస్ఎంవో డాక్టర్ సుధీర్ సోనీ, డీటీసీవో డాక్టర్ బి. రాంబాబు, డీఐవో డాక్టర్ ప్రమీల, డీపీఎంవో డాక్టర్ కళావతి బాయి, ఎస్‌వో సామ్రాజ్యం, జిల్లా ఆరోగ్య విద్యా బోధకుడు జి. సాంబశివారెడ్డి, హెచ్ఈ సీహెచ్. శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ. కొండల్‌రావు

'కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలి'

అర్బన్: నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం అన్నారు. కామేపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితుడైన కవిరాజ్‌కు మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి పాటు పడేవారికి ఎప్పటికీ తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

చర్చికాంపౌండ్: భవన నిర్మాణ కార్మికులు న్యాక్‌ద్వారా ఉచిత నైపుణ్యతా శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్‌డైరెక్టర్ జి.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9985603226, 9701951307 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'రెజొనెన్స్'లో తెలుగుభాషా దినోత్సవం

చర్చికాంపౌండ్: నగరంలోని రెజొనెన్స్ పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్లపదం లేకుండా మాట్లాడడం, పద్యతోరణం తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ఎన్ని ఇతర భాషలు నేర్చుకుంటున్నా కూడా మాతృభాషను వదులుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు

నేషనల్ స్పోర్ట్స్ డే

నగరంలోని రెజొనెన్స్ పాఠశాలలో మంగళవారం నేషనల్‌స్పోర్ట్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు మాట్లాడారు. విద్యతోపాటు క్రీడలు కూడా చాల ముఖ్యమని, తమ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ఆటలు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం జూనియర్స్, సీనియర్స్ విభాగంలో క్రీడలు నిర్వహించారు. ఈ క్రార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ, పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

క్రైం: నగరంలోని సారథీనగర్‌లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై త్రీటౌన్ పోలీసులు మంగళవారం దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వ్యభిచార గృహం నిర్వహిస్తున్న రమణ అనే మహిళతోపాటు వ్యభిచారానికి పాల్పడుతున్న ముగ్గురు మహిళలు, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రధాన అజెండా: ఎమ్మెల్యే అజయ్

రఘునాథపాలెం: రైతును అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, వారి సంక్షేమమే ప్రధాన అజెండాగా చేసుకుని ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతే రాజు అని ఎన్నో ప్రభుత్వాలు చెప్పినప్పటికీ ఆచరించలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలను చూసి రైతులను రాజును చేసే ప్రక్రియలో భాగంగానే రైతు కమిటీలకు శ్రీకారం చుట్టారన్నారు. రైతు సమన్వయ సమితికి రూ.500 కోట్లు నిధులు కేటాయించి బలోపేతం చేయనున్నారని అన్నారు. కమిటీల ద్వారానే రైతు గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందన్నారు. భూ సమగ్ర సర్వే చేయడం ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామస్థాయి, మండలస్థాయి కమిటీలు సెప్టెంబర్ 9 నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, ఏవో భాస్కర్‌రావు, ఎంపీపీ మాలోతు శాంత, జడ్పీటీసీ సభ్యుడు వీరూనాయక్, నాయకులు రమణ, మందడపు నర్సింహారావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

ఆటో పంపిణీ :

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోను ఎమ్మెల్యే అజయ్‌కుమార్ లబ్ధిదారుడికి అందజేశారు. 2016-17 సంబంధించి రూ.2 లక్షల యూనిట్‌ను లబ్ధిదారుడు క్రాంతికి అందించారు.

'ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి'

బైపాస్‌రోడ్డు: రాష్ట్రప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టే విషయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ బీసీ సెల్ నగర అధ్యక్షుడు కాత్రాల శ్రీరాములు అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బీసీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల, కురుమ, యాదవులు, ముదిరాజ్, బెస్త, చాకలి వివిధ రంగాల కుల వృత్తిదారులకు ప్రత్యేక రాయితీతోపాటు అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతోందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కాంక్షిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ నేతృత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బచ్చు విజయ్‌కుమార్, పరుశురాం, మాటేటి రామారావు, గౌతం కుమార్, సత్యనారాయణ, విశ్వనాధచారి, పాపారావు, వీర్ల గోపీ, సుబ్బారావు, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాత్రాల శ్రీరాములు

మేయర్‌కు సీపీఎస్ సిబ్బంది వినతి

కార్పొరేషన్: సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ ఈ పథకం ప్రకటించిన సెప్టెంబర్1న జరుగనున్న నిరసనలో పాల్గొనే నిమిత్తం కార్పొరేషన్ సీపీఎస్ సిబ్బంది మంగళవారం మేయర్‌కు సామూహిక సెలవుపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టరేట్ ఎదుట జరిగే కార్యక్రమంలో తాము పాల్గొంటామని తెలిపారు.



సెలవు పత్రాన్ని ఇస్తున్న సిబ్బంది

'రేషన్‌షాపుల ద్వారా సరుకుల సరఫరా ఉపసంహరించుకోవాలి'

కమాన్‌బజార్: అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్‌షాపుల ద్వారా సరుకులు సరఫరా చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సుధాకర్, బి.కోటేశ్వరీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. 60 ఏళ్ల దాటిన టీచర్లు, ఆయాలకు వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా రూ.3లక్షలు ఇవ్వాలని కోరారు.

కాంప్లెక్స్ కష్టాలు

- సెల్లార్ల దుర్వినియోగం
- ప్రజలకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

అర్బన్: నగరంలో సెల్లార్లను, ఫుట్ పాత్‌లను సైతం ఆదాయ వనరులుగా మారుస్తుండటంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. షాపింగ్ కాంప్లెక్సులు గల ప్రధాన రహదారుల్లో పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు సాధారణ సమయంలోనే తీవ్ర ట్రాఫిక్ కష్టాలకు గురవుతున్నారు. ఇక పండుగ రోజుల్లో చెప్పలేనన్ని ఇక్కట్లు పడుతున్నారు. నగర రోడ్లు పెరిగిన వాహనాలు, ప్రస్తుత జనాభాకు తగిన విధంగా విశాలంగా లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. నగర అభివృద్ధిపై మునిసిపల్ తదితర శాఖల ముందస్తు ప్రణాళిక లేని కారణంగా ఈ సమస్యలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి.



సెల్లార్లలో దుకాణాలు

నిబంధనలకు విరుద్ధంగా..

షాపింగ్ కాంప్లెక్సులలో సెల్లార్లను నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఆదాయాలకు వినియోగిస్తుండటంతో వాహన పార్కింగ్ కష్టాలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వైరా రోడ్, మయూరి సెంటర్, కమాన్ బజార్, కస్బా బజార్ , ఎన్నెస్పీ రోడ్, స్టేషన్ రోడ్, కార్పొరేషన్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. నిబంధనల ప్రకారం సెల్లార్లను వాహన పార్కింగ్‌లకు మాత్రమే కేటాయించాలి. షాపింగ్ కాంప్లెక్సుల యజమానులు సెల్లార్లను క్లినికల్ ల్యాబ్‌లు, మందుల దుకాణాలు, హోటళ్లు, తదితర వ్యాపారాలకు కిరాయిలకు ఇస్తున్నారు. దీంతో ఆయా షాపింగ్ కాంప్లెక్సులలోని ప్రధాన దుకాణాలు, వాణిజ్య ప్రాంతాలను దర్శించే వారి వాహనాల పార్కింగ్ సమస్యాత్మకంగా మారుతోంది.. సెల్లార్లతోపాటు వాణిజ్య సముదాయాల ముందు ఫుట్ పాత్‌లను సైతం స్థానిక దుకాణదారులు ఆక్రమిస్తుండటం, లేదా చిరు వ్యాపారులకు అద్దెకిస్తుండటంతో పాదచారులకు నడక సమస్య ఎదురవుతోంది. కొబ్బరి బొండాల వ్యాపారులకు, చెరకు రసం తదితర జ్యూస్‌లు తయారు చేసేవారికి, ఇతర చిరువ్యాపారాలకు సీజన్ల వారీగా అద్దెలకు ఇస్తున్నారు. దుకాణాలకు చెందిన వ్యాపారులు సైతం తమ జనరేటర్లు, బోర్డులు, ఇతర సామగ్రిని, తమ కార్లను ఫుట్‌పాత్‌లపై నిలుపుతుండటంతో సమస్యకు కారణం అవుతోంది. నగరానికి ప్రతీ రోజు పరిసర మండలాలకు చెందిన గ్రామాల నుంచి వేలాది మంది ఆసుపత్రులు, వెండి బంగారు నగల దుకాణాలు, వస్త్రాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోళ్ల కోసం రాక పోకలు సాగిస్తుంటారు. బస్సు, రైలు, ఆటోలు దిగి అవసరమైన ప్రాంతానికి నడిచి వెళతారు. ఫుట్ పాత్‌లను నడిచేందుకు వీల్లేకుండా వ్యాపార అవసరాలకు వినియోగిస్తుండటం వల్ల ఆ దారిన నడిచి వెళ్లేవారు ప్రధాన రోడ్లపైకి రావాల్సి వస్తోంది. దీంతో ఆ రహదారిపై ప్రయాణించే వాహనాలకు ఆటంకం కలుగుతోంది. కొన్ని సార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ట్రాఫిక్ పెద్ద ఎత్తున నిలిచి ట్రాఫిక్ స్తంభిస్తోంది.

నగరంలో ట్రాఫిక్ సమస్యలను నివారించాలి

- పోలీసులకు కలెక్టర్ ఆదేశం

కలెక్టరేట్: నగరంలో ట్రాఫిక్ సమస్యలను నివారించాలని కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఖమ్మం నగర ఏసీపీ గణేష్‌తో కలిసి ట్రాఫిక్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం - వైరా రోడ్డు సమీపంలోని షాపింగ్ కాంపెక్సుల యజమానులు సెల్లార్లను వినియోగించకపోవడం వల్ల వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పోలీస్ అధికారులు తెలిపారు. వైరారోడ్డు పరిధిలోని షాపింగ్ యజమానులు విధిగా సెల్లార్ పార్కింగ్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రులు, విద్యాసంస్థలు విద్యా వ్యాపారులు వారి సెల్లార్లలో ఎలాంటి వ్యాపార లావాదేవీలు నిర్వహించవద్దని సూచించారు. సెల్లార్లలో ఉన్న కట్టడాలను వెంటనే తొలగించి పార్కింగ్‌కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాపుల ముందుగాని, ఫుట్‌పాత్‌లపై షాపులకు సంబంధించిన వస్తువులు, అలంకరణలు, జనరేటర్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. దుకాణాలకు వచ్చే వినియోగదారుల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాల్సిన బాధ్యత కూడా దుకాణ యజమానిపై ఉందని స్పష్టం చేశారు. కొన్ని షాపుల యజమానులకు ముందస్తుగానే నోటీసులను అందించామని, అయినప్పటికీ స్పందించలేదని పోలీస్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రధానంగా వైరారోడ్డు పరిధిలో ఆసుపత్రుల వద్ద తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతోందని, ఈ నేపథ్యంలో దీనిని నివారించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

కార్పొరేషన్: గణేష్‌నిమజ్జనం సందర్భంగా మున్నేరు ప్రాంతంలోని కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్ బ్రిడ్జి ప్రాంతాల్లో చేపడుతున్న పనులను మంగళవారం మేయర్ పాపాలాల్, కమిషనర్ బి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే నెల నాలుగో తేదీ నుంచి నిమజ్జనం జరిగే అవకాశం ఉందని ఆయా ప్రాంతాలలో ఎక్స్‌కవేటర్‌లతో చదును చేసి గ్రావెల్ పోయించాలని అధికారులను ఆదేశించారు. గణేష్‌నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున నిమజ్జనం కోసం వచ్చే వాహనాలు దిగబడకుండా స్థలాన్ని మొరం, కంకరతో చదును చేయించాలన్నారు. కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ నిమజ్జనానికి ఉపయోగించే క్రేన్లు, విద్యుత్‌లైట్లు మంచినీరు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాటేటి నాగేశ్వరరావు, కనకం లక్ష్మీ, పోతుగంటి వాణి, కొప్పెర సరిత, నీలం జయమ్మ, డీఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, హెల్త్ అసిస్టెంట్ లాల్య, ఏఈ శ్యాంమనోహర్ పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

మంత్రి తుమ్మలను టీఆర్‌ఎస్ నాయకులు

టౌన్: నగరంలోని 13వ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా మంత్రి 13వ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరాతీశారు. త్వరలోనే ధంసలాపురం రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం అవుతుందని మంత్రి వారికి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షుడు మేడారపు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు ఆళ్ల నిరంజన్‌రెడ్డి, శివ, చిరంజీవి, నర్సింహారావు, వై.వెంకటరావు ఉన్నారు



తుమ్మలను కలిసిన నాయకులు

మునిసిపల్ కార్మికుల సమ్మె వాయిదా

మయూరి సెంటర్: మునిసిపల్ కార్మికులు ఈ నెల 29, 30న నిర్వహించాల్సిన రెండు రోజుల సమ్మెను వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, సహాయ కార్యదర్శులు బీజీ క్లైమెంట్, మందా వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో ప్రభుత్వం కొంత సానుకూలత వ్యక్తం చేసినందుకు ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలని వారు పేర్కొన్నారు. సెప్టెంబర్ 7న జరిగే మరోమారు చర్చల్లో కాంట్రాక్టు కార్మికుల వేతనం రూ. 18వేలు నిర్ణయించే అవకాశం ఉందని, లేకపోతే ఏడో తేదీ నుంచి జరిగే కార్మికుల సమ్మెకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలన్నారు.

ఆర్టీసీలో అప్రంటీస్ అభ్యర్థులకు శిక్షణ

సాంస్కృతికం: ఐటీఐ పూర్తిచేసి సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా ఆర్టీసీలో అప్రెంటీస్ శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల్ని జిల్లాలోని ఆర్టీసీ డిపోలకు కేటాయించినట్లు ఆర్టీసీ ఖమ్మం డివిజనల్ మేనేజర్ జగన్ తెలిపారు. 21 మంది అభ్యర్థుల్ని ఎంపిక చేసి పంపారని, వారికి రెండు సంవత్సరాలు ఆర్టీసీలో ఉపకార వేతనాలతో కూడిన శిక్షణ ఇచ్చి అనంతరం సర్టిఫికెట్స్ అందిస్తామన్నారు. ఆయా డిపోలకు కేటాయించిన అభ్యర్థులకు ఆయన లెటర్లను అందజేశారు.

'ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి'

మయూరి సెంటర్: నగరంలోని ముస్తఫానగర్‌లో నేడు, రేపు జరిగే ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా షరీఫ్ నిర్వాహకులు మహ్మద్ అబ్దుల్ జలీల్ ఖాద్రి కోరారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉర్సును ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రియాజుద్దీన్ ఖాద్రి, ఖాసీం, ఖాదీర్, అబ్దుల్ ఖదీర్, జునేత్ హైమద్, గౌస్‌పాషా పాల్గొన్నారు.

'విద్యుత్తుశాఖ ఎన్నికల్లో 1104దే విజయం'

కమాన్‌బజార్: విద్యుత్తుశాఖలో సెప్టెంబర్ 8న జరిగే ఎన్నికల్లో 1104 యూనియన్ విజయం సాధిస్తుందని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి తక్కెళ్లపల్లి శేషగిరిరావు అన్నారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎన్నికల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా స్వతంత్రంగా కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడామన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ కార్యనిర్వాహక కార్యదర్శి జి. లక్ష్మీనర్సింహారావు, జీవీఎస్ఎస్ శ్రీనివాసరావు, ఎస్. వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, సీతారామయ్య, సురేష్, నర్సింహారావు, భిక్షారెడ్డి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం





గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 'ఆంధ్రజ్యోతి' ఖమ్మం యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహం వద్ద ఐదో రోజైన మంగళవారం పూజలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఐదుగురిపై కేసు నమోదు

కామేపల్లి: మహిళపై దాడికి పాల్పడిన ఐదుగురిపై కామేపల్లి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. కామేపల్లి ఎస్‌ఐ రంజిత్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన సగుర్తి కోటేశ్వరరావు, సురేందర్, రాజేందర్, ప్రమోద్, సామ్యేల్ తనపై దాడికి పాల్పడ్డారని అదే గ్రామానికి చెందిన నంద్రు బుదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'అంటు వ్యాధులు అరికట్టాలి'

మయూరి సెంటర్: జిల్లాలో ప్రబలుతున్న అంటువ్యాధులకు అరికట్టాలని, మండల కేంద్రాల్లో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ సలాం తెలిపారు. మంగళవారం నగరంలోని టుటౌన్ ప్రాంతంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే డెంగీ, మలేరియా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్, గాదె లక్ష్మీనారాయణ, చినా, పిచ్చయ్య, వీరనర్సు, రహమాన్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి గీసిన 'చిత్రం'



దట్టంగా అలుముకున్న నల్ల మబ్బు.. మేఘాల మధ్య నుంచి కొంత వింత వెలుగు.. నగరానికి దర్పానికి నిదర్శనంగా భవనాలు విద్యుత్ స్తంభాలు, టవర్లు. రోడ్డుపై హెడ్‌లైట్లతో ద్విచక్ర వాహనాల సంచారం.. నింగిని నేలను ఏకం చేస్తూ ఇదేదో చేయి తిరిగిన చిత్రకారుడు గీసిన అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్ కాదు.. ఆకాశ పటంపై ప్రకృతి కుంచె వేసిన చిత్రం.. మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలో ఆవిష్కృతమైన దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' చిత్రీకరించింది.



ఫొటో
రవి శంకర్
ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్

సీతమ్మ పుస్తెల అపహరణ

కామేపల్లి: మండలంలోని పాతలింగాల గ్రామ ప్రసన్న ఆంజనేస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి సీతమ్మ వారి పుస్తెలు అపహరించారని స్థానికులు తెలిపారు. ఆలయ పూజారి అచ్యుత్ రామారావు కథనం మేరకు.. దుండగులు ఆలయంలో తలుపులకు ఉన్న తాళాలను ధ్వంసం చేసి బీరువాలో ఉన్న సీతమ్మవారి బంగారు పుస్తెలను ఎత్తుకెళ్లారని తెలిపారు. ఈ ఘటనపై కామేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశామని పూజారి తెలిపారు.

మంచం పట్టిన దొనబండ

- అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ
- కాలంచెల్లిన మందులతో వైద్యశిబిరాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు







సెలైన్ ఎక్కించుకుంటున్న జర్పుల కమల, బురదమయంగా దారి, అపరిశుభ్రంగా ఉన్న గేట్‌వాల్వ్

రఘునాథపాలెం: 'కంచం అప్పయ్య..., ధారావత్ మోతి..., జర్పుల కమల..., కొర్రపిడతల వెంకన్న.., కొర్రపిడతల నాగేశ్వరరావు.., సత్తి వెంకన్న..., సత్తి సాయి.., తేజావత్ మణి...' ఇలా 20 మందికి పైగా జ్వరాలతో బాధపడుతున్నారు. మండలంలోని దొనబండ గ్రామానికి చెందిన వీరంతా పదిరోజులుగా జ్వరంతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంటికి ఒకరిద్దరు చొప్పున తలనొప్పి, జ్వరంతో బాధపడుతున్నారు. వ్యవసాయ సీజన్ కావటంతో జ్వరంతో కూడా పనులు చేసుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎవ్వరికి జ్వరం వచ్చినా ఆర్ఎంపీని సంప్రదించాల్సిందే. తీవ్రం అయితే ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిదే. కాని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సిబ్బంది పట్టించుకోవటం లేదని పలువురు అంటున్నారు.

దొనబండలో ఉండలేం.....

దొనబండ గ్రామంలో ఉండలేని పరిస్థితి నెలకొందని, ఎటు చూసినా మురుగే పేరుకుందని స్థానికులు అంటున్నారు. కాలు తీసి కాలు పెట్టలేనంతా అపరిశుభ్రతతో గ్రామం ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. వర్షాకాలం అయినప్పటికీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడంతో గ్రామం మొత్తం మంచానపడాల్సి వచ్చిందని అంటున్నారు. వారం రోజుల క్రితం విషజ్వరంతో సత్తి లింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడని, అప్పటి నుంచి భయం కలుగుతోందని అంటున్నారు.

కాలం చెల్లిన మందులతో వైద్యశిబిరం

ఇటీవల దొనబండలో ఓ ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థ వారు వైద్య శిబిరం ఏర్పాటు చేశారని, తామంతా అక్కడికి వెళ్లి పరీక్ష చేయించుకుని మందులు తెచ్చుకున్నామని, కానీ వారిచ్చిన మందులను పరిశీలించిగా గడువు ముగిశాయని తెలిపారు. ఆ విషయాన్ని శిబిరంలోని డాక్టర్లుకు తెలిపినా వారు పట్టించుకోలేదని, గడువు ముగిసిన తర్వాత మూడు నెలల వరకు మందులు వాడవచ్చని సమాధానం చెప్పారని స్థానికులు తెలిపారు. ఆ మందులు వేసుకున్న వారు అస్వస్థతకు గురయ్యారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

ఒకవైపు జ్వరాలు, మరోవైపు మురుగుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అయినా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇంట్లో సైతం ఉండలేని పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించుకోక పోవడంతో ఎవరో వచ్చి కాలం చెల్లిన మందులతో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు.



- శ్రీను, స్థానికుడు

'బాలికలు క్రీడల్లో రాణించాలి'



కబడ్డీ ఆడుతున్న బాలికలు

కామేపల్లి: బాలికలు క్రీడల్లో రాణించాలని ఎంఈవో ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. తొలి రోజు బాలికలకు కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	34
వంకాయ	34
బెండకాయ	24
పచ్చిమిర్చి	26
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	20
పొట్లకాయ	30
దోసకాయ	30
చిక్కుడు	54
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	24
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	16
చామగడ్డ	34
క్యారెట్	52
బీట్‌రూట్	30
ముల్లంగి	40
కంద	60
బీన్స్	44
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	30

- ఖమ్మం స్పోర్ట్స్

సీపీఎస్ రద్దు చేయాలని వినతి

రఘునాథపాలెం: కాంట్రిబ్యూషనరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల పరిషత్ సిబ్బంది మంగళవారం ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పింఛన్ హక్కును కాలరాస్తూ ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టామని జేఏసీ నాయకులు ప్రతిభ తెలిపారు. సెప్టెంబర్1న సామూహిక సెలవులు పెట్టి నిరసనలో పాల్గొననున్నట్టు తెలిపారు.

సాక్షరభారత్ కో ఆర్డినేటర్లకు వేతనాలు అందించాలి

సాక్షరభారత్ గ్రామ, మండల కో ఆర్డినేటర్లకు వేతనాలు అందించాలని మండల కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ కో ఆర్డినేటర్లు ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావుకు, జడ్పీటీసీ సభ్యుడు వీరునాయక్, ఎంపీపీ మాళోతు శాంతకు వినతిపత్రం అందించారు.

గణనాథుడికి విశేష పూజలు





రామాలయం సెంటర్‌లో కుంకుమ పూజలు, పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సాంస్కృతికం: నగరంలోని గొల్లగూడెంలోని మైత్రి అపార్ట్‌మెంట్ వినాయక విగ్రహం వద్ద మంగళవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. నగరంలోని సాయిరాం థియేటర్ రోడ్డులోని కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ సమితి, 4 వీలర్స్ మెకానిక్స్ ఫీల్డ్ వర్కర్స్ ఓనర్స్ యూనియన్ ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రోత్సవాల్లో మంగళవారం గణపతి సుబ్రమణ్య స్వామి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను నిర్వాహకులు మహంకాళి మల్లికార్జున్, కేసగాని రవి, వెంకటరెడ్డి, తారక్‌నాథ్, సభ్యులు పర్యవేక్షించారు.

విద్యార్థుల ప్రత్యేక పూజలు

అర్బన్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నగరంలోని బ్యాంకు కాలనీ శ్రీబాలాజీ అపార్ట్‌మెంట్‌లో వినాయక మండపం వద్ద ఆ అపార్ట్‌మెంట్‌లోని పిల్లలు ప్రత్యేక పూజలు చేశారు.

నగరంలో జోరువాన

టౌన్: నగరంలో మంగళవారం సాయంత్రం ఒక మోస్తరు వర్షం కురిసింది. సోమవారం జల్లులు కురవగా, మంగళవారం వాతావరణం పొడిగానే ఉంది. సాయంత్రం హఠాత్తుగా మబ్బులు కమ్మి ఒక మోస్తరు వర్షం కురిసింది. పలు పనుల మీద వెళ్లిన వారు తడిసి ముద్దయ్యారు.



వర్షం కురుస్తున్న దృశ్యం

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

తిరుమలాయపాలెం: మండలంలోని బీరోలు ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలునిర్వహించారు. ఈ సందర్భంగాహాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ గురించివివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఖాదర్‌శ్రీను, డీడీరమణ, ఉపాధ్యాయులు లక్ష్మణ్, జనార్ధన్‌చారి, రమేష్, నర్సింహారావు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రం సీజ్

నేలకొండపల్లి: నేలకొండపల్లి మీసేవా కేంద్రాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. మీసేవా కేంద్రానికి సంబంధించిన స్టేషనరీ వేరే దుకాణంలో కూడా ఉండటంతో సీజ్ చేసినట్లు తహసీల్దార్ సైదులు చెప్పారు.

వినాయక విగ్రహం వద్ద అన్నదానం

కూసుమంచి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఎక్సైజ్ బజారులో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎస్‌బీఐ నాయకన్‌గూడెం బ్రాంచ్ మేనేజర్ ఆర్.వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు వీరారెడ్డి, గ్రామపెద్దలు జయప్రకాష్, కాసాని సైదులు, జహంగీర్ షరీఫ్, చెట్ల మల్లమ్మ, రవీందర్‌రెడ్డి, ఎస్‌పీరెడ్డి, కళింగరెడ్డి, కృష్ణారెడ్డి, జయంత్‌రెడ్డి, ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నాయకన్‌గూడెంలో వినాయకునికి పూజలు చేస్తున్న దృశ్యం

జాతీయ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత ● ఘనంగా క్రీడాదినోత్సవం



మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ కవిత



కూసుమంచిలో క్రీడా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కూసుమంచి: జాతీయస్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని రాణించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత పిలుపునిచ్చారు. ప్రముఖ హాకీక్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం పురస్కరించుకుని మంగళవారం కూసుమంచిలో క్రీడాదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడదారు. క్రికెట్, బ్యాడ్మింటన్, హాకీ, ఇలా అన్ని క్రీడల్లోను దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు క్రీడలతో పాటు చదువులోను రాణించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యనందించేందుకు కృషి చేస్తోందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇదేపాఠశాలలో చదివి క్రీడల్లో జాతీయస్థాయిలో పాల్గొన్న పలువురు క్రీడాకారులను సత్కరించారు. అనంతరం హరితహారంలో పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రామచంద్రునాయక్, ఎంఈవో రామాచారి, హెచ్‌ఎం పిట్టల లక్ష్మినారాయణ, ఎస్‌ఎంసీ ఛైర్మన్ హకీంపాష, గ్రామపెద్దలు వీరవెల్లి నాగేశ్వరరావు, ఆసీఫ్‌పాష, గట్టుసింగారం, కొత్తూరు సర్పంచ్‌లు చాట్ల పరుశురాం, బాణోతు శ్రీను తదితరులు ఉన్నారు. క్రీడాదినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

'సీపీఎం నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలి'

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెం గ్రామ పంచాయతి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన ఘటనలో ఉపసర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు ప్రమేయం లేనప్పటికీ సీపీఎం నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు, టీఆర్ఎస్ నేతలు కె.సత్తిరెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలాయపాలెంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దమ్మాయిగూడెంలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వీఆర్వో సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరిస్తే ఉపసర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు కు సంబంధం లేనప్పటికి అతని పై చర్యలుతీసుకోవాలని కేసు నమోదుచేయాలని సీపీఎం నేతలు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు.

సీపీఎం నేతలు వాస్తవాలు తె లుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ప్రజాసమస్యలపై పోరా డాలని కానీ టీఆర్ఎస్ నేతలపై కాదన్నారు. సీపీఎం పార్టీని ప్రజలు తీరిస్కరిస్తున్నా వారికి జ్ఞానోదయం కావడంలేదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తున్నన్న ఉపసర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావును రాజకీయంగా దెబ్బతీ యాలని సీపీఎం, ప్రజాసంఘాలు కుట్రలు జరుపుతున్నారన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు బానోతు పంతులు, బోడ మంచానాయక్, కేశ్యా, యాదగిరి, శ్రీను, చలమయ్య, రఘురాం, గోపాల్, కృష్ణ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నటీఆర్ఎస్ నేతలు

టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరకావాలి

పాలేరు నియోజకవర్గ టీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం ఖమ్మంరూరల్ మండలం నాయుడుపేటలో జరుగుతుందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడ బోడ మంగిలాల్ తెలిపారు. అలాగే టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులుహాజరుకావాలన్నారు. ఈసమావేశానికి రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి హాజరవుతారనితెలిపారు.

మంత్రిని పరామర్శించిన ఏఎంసీ డైరెక్టర్ మాధవరెడ్డి



హైదరాబాదులో మంత్రి తుమ్మలను పరామర్శిస్తున్న మాధవరెడ్డి

ఖమ్మంరూరల్: ఇటీవల అనారోగ్యానికి గురైన రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం మార్కెట్ కమిటీడైరెక్టర్ మాధవరెడ్డి మంగళవరం హైదరాబాదులో పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాధవరెడ్డివెంట టీఆర్ఎస్ నాయకులు కిషోర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు

గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరెంపుల గ్రామ పరిధిలో గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపంవద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని రూరల్ సీఐ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సాధురమేష్‌రెడ్డి, బెల్లం వేణుగోపాల్, వేముల రవికుమార్, పారా నాగేశ్వారావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన తహసీల్దార్

ఖమ్మంరూరల్: గణపతి నిమజ్జనం సందర్భంగా తీర్థాల మున్నేరును మంగళవారం ఖమ్మం రూరల్ తహసీల్దార్ నర్సింహారావు, రూరల్ ఎస్ఐ చిరంజీవి పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు .జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నీటిలో నిమజ్జనం చేసేందుకు గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా క్రేన్లను ఏర్పాటుచేయాలన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరమ్మ, తీర్థల ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

గుట్కాలపట్టివేత

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరెంపుల గ్రామంలో గెల్లా శ్రీనివాసరావు దుకాణంలో మంగళవారం పోలీసులు దాడులచేసి రూ. 12వేల విలువైన గుట్కాలను పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 5నుంచి గ్రామసభలు

ఖమ్మంరూరల్: రూరల్ మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అయిదవ తేదీనుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఈవోఆర్‌డీ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాలకు సంబందించి గ్రామాలలో లాటరీ ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రామ్మూర్తినాయక్‌కు రాష్ట్ర బంజారా బెస్ట్ పొలిటీషియన్ అవార్డు



రామ్మూర్తినాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: ఖమ్మం కార్పొరేషన్ మొదటి డివిజన్ కార్పొరేటర్ దరావత్ రామ్మూర్తినాయక్‌కు రాష్ట్ర బంజార బెస్ట్ పొలీటిషయన్ అవార్డు వరించింది. మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో బంజార సమాచార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బంజార తీజ్ మేళాలో ఈ అవార్డును అందించారు. మహబూబాబాద్ ఎంపీ సీతారాం నా యక్ చేతుల ఈమీదుగా అవార్డు అందుకు న్నారు. కార్యక్రమంలో ములుగు మార్కెట్ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్‌నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రనాయక్, గిరిజన కా ర్పొరేషన్ చైర్మన్ గాంధీనాయక్, మూడు రా మ్మూర్తినాయక్, అజ్మీర అశోక్‌నాయక్, పం తులునాయక్, హుస్సేన్‌నాయక్ పాల్గొన్నారు

'టీమాస్ సమావేశాన్ని జయప్రదంచేయండి'

తిరుమలాయపాలెం: సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల సన్నాహక సమావేశం ఈనెల 31న జరుగుతుందని దీనిని జయప్రదంచేయాలిన టీమాస్ జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యుడు దోనేపల్లి వెంకన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ముస్లిం, మైనారిటీలు 93శాతం ఉన్నారని వీరు నూతన రాష్ట్రంలో సామిజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందుతామని ఎదురు చూస్తున్నారు. 93శాతం ప్రజలు అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో కేవీపీఎస్ నాయకులు కొమ్ముశ్రీను, గంటా బీమయ్య, వృత్తిదారుల సంఘం నాయకులు ఎ.నర్సయ్య, దుర్గాప్రసాద్, వెంకటనర్సయ్య, ఇమాం, ధర్మలు పాల్గొన్నారు.